


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe


www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :244 29 బుధవారం, జులై 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari




## నీట్ నిరసన ఉద్యమకారులకు ఊరట

● కేసులు ఎత్తేసిన బీహార్, అస్సాం ప్రభుత్వాలు

న్యూఢిల్లీ,జూలై28( ప్రజా వీక్షణం ):

నీట్ యూజీ పరీక్షల వ్యవహారంలో ఆందోళనలు చేపట్టిన విద్యార్థులు, నిరసనకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ ఊరట లభించింది. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను ఉప సంహరించుకోవాలని అస్సాం, బిహార్ ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం కూడా త్వరలోనే ఇదే బాటలో నడవనుందని సమాచారం.

...మిగతా 2 లో...

## కావాలనే సోషల్ మీడియాతో

# దుష్ప్రచారాలు..!



హైడ్రా కార్యక్రమాలను కొనసాగిస్తాం..
ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది
కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం
హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు
ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై28( ప్రజా వీక్షణం ):

హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట,బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు.హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

...మిగతా 2 లో...



## భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో

# రీ-సర్వే కీలక ఘట్టం

● ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
● రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
● నిర్ధేశిరచిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
● అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు.

...మిగతా 2 లో...

## కీలక బిల్లులుపై ఎన్‌డిఎ ఎంపిలతో

# మోడీ చర్చ

● పార్లమెంట్ వ్యూహాలపై ప్రధాని దిశానిర్దేశం
● ఎన్‌డిఎ పక్ష ఎంపిలతో మంగళ్ మిలన్ భేటీ



న్యూఢిల్లీ,జూలై28( ప్రజా వీక్షణం ):

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు, విపక్షాల వ్యూహాన్ని ఎదుర్కోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రధాని మోడీ విస్తృతంగా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభా కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని కూటమి ఎంపీలకు ప్రధాని మోదీ సూచించారు. సమావేశంలో ప్రధానంగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (సవరణ) బిల్లు-2026' ఆమోదంపై వ్యూహాన్ని ఖరారు చేశారు. పేపర్ లీక్‌లు, మాల్‌ప్రాక్టీస్‌లను అరికట్టేందుకు ఈ బిల్లులో కఠిన నిబంధనలు ప్రతిపాదించారు. నేరస్థులకు గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల జరిమానా విధించడంతో పాటు, కేసుల వేగవంతమైన విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని బిల్లులో ప్రతిపాదించినట్లు సమావేశంలో చర్చించారు.

...మిగతా 2 లో...



# రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

● వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్న రైతునేస్తం
● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు.

...మిగతా 2 లో...



## నీట్ అరెస్ట్‌లపై సుప్రీం కీలక ఆదేశాలు

● మైనర్లు, నేరచరిత లేని వారిని వదిలేయండి
● విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం

న్యూఢిల్లీ,జూలై28( ప్రజా వీక్షణం ):

పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

...మిగతా 2 లో...



## పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై పొంగులేటి ఆరా

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరా తీసారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి అనంతరం వైద్యులతో మాట్లాడి అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.



## ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి

నారాయణపేట,జూలై28( ప్రజా వీక్షణం ):

చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

...మిగతా 2 లో...



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

...మిగతా 2 లో...

# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్



● ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా ● దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం ● సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ

02

# సంపాదకీయం

## హైడ్రా దూకుడుకు హైకోర్టు కళ్లెం !

హైడ్రా తీరు, కమిషనర్ రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. దీనిపై సమీక్షించుకోవడం, ఆత్మవిమర్శ చేయడం ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యంగా భావించాలి. పెద్దలను వదిలి పేదల ఇళ్లను కూలుస్తున్నారన్న అపప్రథ రాగానే చర్యలు తీసుకుని ఉంటే ఇంతటి అపప్రథ వచ్చేది కాదు. కానీ సిఎం రేవంత్ పదేపదే హైడ్రాను సమర్థిస్తూ వచ్చారు. అయితే హైడ్రా వల్ల మంచి పనులు జరగలేదని చెప్పడానికి లేదు. ప్రభుత్వ భూముల కబ్జా, చెరువుల కబ్జాను తొలగించడం వంటి చర్యలను ప్రజలు సమర్థి÷-తూ వస్తూనే ఉన్నారు. కానీ పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చడాన్ని ఎవరూ సమర్థించరు. పేదలకు గూడు కట్టివాలనుకున్నప్పుడు వారు ఉన్న ప్రాంతాలను వారికే అప్పగించాలి. కానీ వారిని గూడులేని వారుగా చేయడం సరికాదు. హైదరాబాద్‌లోని జలవనరుల రక్షణ, అక్రమార్కుల కబ్జాలోని ప్రభుత్వ స్థలాల సంరక్షణ పేరుతో ప్రభుత్వం గతేడాది జూలైలో జీవో 99 ద్వారా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఫోర్స్-హైడ్రాను ఏర్పాటు చేసింది. ఈ ఏడాది కాలంలో పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులను కాపాడిందనడంలో సందేహం లేదు. అయితే హైడ్రా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టడం వంటి ఉల్లంఘనలు చెడ్డపేరు తెచ్చి పెట్టాయి. చట్టప్రకారం, నిబంధనల మేరకు నడుచుకుని ఉంటే ఇంతగా హైకోర్టు చేత చివాట్లు తినాల్సిన పని వచ్చేది కాదు. హైడ్రా చేస్తున్న పనులపై దాఖలైన వివిధ పిటిషన్ల విచారణ సందర్భంగా హైకోర్ట్ వరుసగా మొట్టికాయలు వేస్తూనే ఉన్నది. తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని హైకోర్టు చెప్పడం ప్రభుత్వాని చెంపపెట్టుగానే భావించాలి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారం ముందు నుంచీ వివాదాస్పదంగానే ఉన్నది. బుల్డోజర్లను ఉపయోగిస్తూ ప్రభుత్వం సాగిస్తున్న కూల్చివేతల విషయంలో ఆయన తీరు పట్ల ప్రజాగ్రహం పెల్లుబుకుతున్నది. న్యాయస్థానాల ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడపట్ల విపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రంగనాథ్‌పై దాఖలైన 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తంచేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఆఫీస్ కోర్ట్ ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని, ఆయనను తప్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలకు ముందు కూడా రంగనాథ్ తీరు పట్ల హైకోర్ట్ పలుమార్లు మొట్టికాయలు వేసింది. ఇటీవలే ఆయన అరెస్ట్‌కు సైతం ఆదేశాలు ఇచ్చి, న్యాయవాదుల విజ్ఞప్తితో విరమించుకున్నది. హైడ్రా అరాచకాలు, రంగనాథ్ ఉల్లంఘనలపై హైకోర్ట్ చాలాసార్లు ఘాటుగానే స్పందించింది. హైడ్రా చర్యలు యుద్ధ పరిస్థితిని తలపించే చర్యలు అని అభివర్ణించింది. జీహెచ్‌ఎంసీ, మున్సిపాలిటీ చట్టాల ప్రకారం నమోదు చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ లేకపోవడాన్ని ధర్మాసనం గుర్తుచేసింది. హైడ్రా చర్యలు సరైన దిశలో లేవని న్యాయమూర్తి స్పష్టంచేశారు. 2025 ఫిబ్రవరిలోనూ జస్టిస్ లక్ష్మణ్ ధర్మాసనం మరింత తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ముత్తంగి గ్రామంలో ఓ షెడ్‌ను హైడ్రా కూల్చివేసిన తీరును దొంగలముఠా చర్యగా పోల్చింది. రాత్రిపూట రహస్యంగా కూల్చివేతలు జరుగుతున్నాయని, చట్టపరమైన పక్రియను పాటించకపోతే హైడ్రాను మూసివేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. ముందస్తు సమాచారం లేకుండా సెలవు రోజుల్లో ఎందుకు కూల్చివేతలకు పాల్పడుతున్నారని నిలదీసింది. హైడ్రా తీరుపై హైకోర్ట్ పదేపదే మొట్టికాయలు వేస్తున్నా, అధికారుల తీరును తప్పుబడుతున్నా ఆ సంస్థ యథేచ్ఛగానే వ్యవహరిస్తున్నది. దీనిపై ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోక పోవడంతో హైకోర్టు ముందు దోషిగా న ఇలబడాల్సి వచ్చింది. లోతుకుంటలో హైడ్రా చేపట్టిన కూల్చివేతల పర్వం పరాకాష్టగా చూడాలి. ఏవీ రంగనాథ్‌పై శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన మూడో ధిక్కార పిటిషన్ విచారణ సందర్భంగా జూలై 21న కోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది .కూకట్‌పల్లిలోని 13.17 ఎకరాల విస్తీర్ణంలో కూల్చి వేసిన నిర్మాణాలను హైడ్రానే పునరుద్ధరించాలని జూన్‌లో హైకోర్ట్ తేల్చిచెప్పింది. హైడ్రా దుస్సాహసాన్ని న్యాయస్థానం తీవ్రంగా ఖండిస్తున్నదని జస్టిస్ నాగేశ్ భీమపాక నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నాయని చెప్పినప్పటికీ రాత్రంతా కూల్చివేతలు జరుపడమేంటని నిలదీసింది. నిర్మాణాల పునరుద్ధరణకు అయ్యే ఖర్చును అధికారుల వ్యక్తిగత నిధుల నుంచి భరించాలని తేల్చిచెప్పింది. ఇది అరుదైన తీర్పు అని చెప్పవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఓ వృద్ధుడికి చెందిన వ్యవసాయ భూమిలో చేసిన విధ్వంసాన్ని కూడా జస్టిస్ విజయసేన్‌రెడ్డి ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది. రంగనాథ్‌ను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. అడ్వకేట్ జనరల్ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవడంతో ఆ ఆదేశాన్ని వెనక్కి తీసుకున్నది. రంగనాథ్ స్వయంగా కోర్టుకు హాజరు కావాలని తేల్చిచెప్పింది. అదే రోజు సాయంత్రం ఆరున్నర గంటలకు హైకోర్టులో విచారణకు రంగనాథ్ హాజరయ్యారు. అయితే ఆ తర్వాత కూడా హైడ్రా వ్యవహరించే తీరులో మార్పు రాలేదు. హైడ్రా చీఫ్ తానే ఒక చట్టంలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. అయితే, అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తి మేరకు సైనిక సిబ్బంది మోహరింపు ఉత్తర్వులను కూడా హైకోర్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. జలవనరులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అంటూ హైడ్రా చెప్పుకొస్తున్నది. కానీ వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. హైడ్రా అంటే ఉదయం 4 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను కూల్చివేసే సంస్థ అని పేరుమోసింది. కోర్ట్ ఉత్తర్వులను కూడా పట్టించుకోకుండా ధిక్కారణ ధోరణితో ప్రవర్తిస్తూ, ఆ ప్రవర్తననే విజయంగా ప్రచారం చేసుకొనే బృందంగా గుర్తింపు పొందింది. హైకోర్ట్‌లో 700కు పైగా కేసులు ఎదుర్కొంటున్న హైడ్రా, వివిధ కేసుల్లో విచారణల సందర్భంగా ధర్మాసనాలతో మొట్టికాయలు వేయించుకుంది. హైడ్రా రాజకీయంగా తటస్థంగా వ్యవహరించడంలేదని ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నది. అధికార పార్టీకి చెందిన నేతల అక్రమ కట్టడాలను హైడ్రా ఎందుకు కూల్చివేయడంలేదని విపక్షనేతలు ప్రశ్నిస్తున్నారు. హైడ్రా చట్టబద్ధమైన నిబంధనలు పాటించడంలేదు. ఎలాంటి నోటీసులు ఇవ్వకపోవడం, గడువు అడిగితే నిరాకరించడం, అప్పీల్‌కు అవకాశం కల్పించకపోవడం తీవ్ర అభ్యంతరకరం. కేవలం ప్రభుత్వ ఆదేశాలతో కూల్చివేతలు చేపట్టడం దారుణం. ఇప్పటికైనా హైడ్రా తీరు మారాలి. చట్టబద్దంగా, నిబంధనల మేరకు నడుచుకుంటే మంచిది. పేదల పక్షాలన నిలబడాల్సిన అసవరం కూడా గుర్తించాలి.

## ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు . ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ... ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2ఃఊఐ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎ÷-లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి మాట్లాడి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార పక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## నీట్ అరెస్ట్‌లపై సుప్రీం కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది.

## అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

అమరావతి, జూలై 28 ( ప్రజా వీక్షణం ):మొదటిపేజీ తరువాయి

కాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ- ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ రోగుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ- ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , నెక్ట్స్ జనరేషన్ సీక్వెన్సింగ్ , ఆధునిక జన్యుచికిత్సా విధానాల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది. వైద్య రంగంలో పరిశోధనలకు క్వాంటంవ్యాలీ సేవలుప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయో టెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యం లాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన కాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు.

## కావాలనే సోషల్ మీడియాతో దుష్ప్రచారాలు..!

మొదటిపేజీ తరువాయి

హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై సమీక్షిస్తామని చెప్పారు. కబ్జాకోరులు ఫేక్ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా సిబ్బంది విధి. బతుకమ్మకుంటను కబ్జా చేస్తే రక్షించారు.. దానిపై కోర్టుకెళ్లారు. బతుకమ్మకుంటలో బీఆర్ఎస్ నేత 10 ఎకరాలు కబ్జా చేశాడు. కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆ నేత పూల వర్షం కురిపించాడు. కబ్జాదారులను కాపాడేందుకు డబ్బు ఖర్చు చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. హైడ్రాపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు.

## కీలక బిల్లలుపై ఎన్‌డిఎ ఎంపిలతో మోడీ చర్చ

మొదటిపేజీ తరువాయి

ఇక భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను కూటమి ఎంపీలకు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వివరించారు. భారత ఎగుమతుల పెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణలో ఈ ఒప్పందాలు కీలకంగా మారాయని ఆయన పేర్కొన్నారు. మత్స్యశాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, భవిష్యత్ కార్యాచరణపై కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వివరించారు. మత్స్యకారుల ఆదాయం పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఎగుమతుల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన ఎంపీలకు వివరించారు. మరోవైపు, జులై 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసనపై పోలీసు చర్యను ప్రశ్నిస్తూ సభను అడ్డుకుంటున్న విపక్షాలకు తగిన రీతిలో సమాధానం ఇవ్వాలని ఎన్డీయే నిర్ణయించింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్‌తో పాటు ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఎంపీలు పాల్గొన్నారు.

## రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

## నీట్ నిరసన ఉద్యమకారులకు ఊరట

మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులతో చర్చించిన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టమైన హామీ ఇచ్చారు. అస్సాం, బిహార్ తరహాలోనే రాజస్థాన్‌లోనూ విద్యార్థులపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని తెలిపినట్లు సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ వెల్లడించారు. మరోవైపు విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థలో సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని అస్సాం హోం శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. జులై 26 సాయంత్రం 6 గంటల వరకు నమోదైన 5 కేసుల్లో అరెస్టైన 13 మందిని త్వరితగతిన సమీక్షించి విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతేకాకుండా నిరసనల్లో పాల్గొన్న అభ్యర్థులు లేదా విద్యార్థులపై భవిష్యత్తులో ఎలాంటి చట్టపరమైన చర్యలు ఉండబోవని అస్సాం హోమ్ అండ్ పొలిటికల్ డిపార్ట్‌మెంట్ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రభుత్వాల ఈ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై నేతల భేటీ :

## విశాఖ నేతలను కలిసిన బడేటి రాధాకృష్ణయ్య

ఏలూరు, జూలై 28:(ప్రజా వీక్షణం)

భోగాపురంలోని 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిశీలకునిగా నియమితులైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఈరోజు విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకూరి వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు ఆ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆగస్టు 1న జరగనున్న విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు మరియు భవిష్యత్ కార్యాచరణపై వారితో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాదరావు (కంప్యూటర్ ప్రసాద్) తదితరులు పాల్గొన్నారు.



# బుట్టాయగూడెంలో ముమ్మరంగా 'డోర్ టూ డోర్' ప్రచారం.. పాల్గొన్న ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

## పైదవారిగూడెంలో ఉత్సాహంగా సాగిన టీడీపీ ఇంటింటి ప్రచారం

పోలవరం నియోజకవర్గం, జూలై 28:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం పైదవారిగూడెం గ్రామంలో 'డోర్ టూ డోర్' ప్రచార కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బొరగం శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం తదితర లబ్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, యూనిట్ ఇన్‌చార్జ్ ఆలపాటి పాణి కిషోర్, పైదా వసంతరావు, మనీకాల శ్రీను, మనెల్లి బాలు మరియు ఇతర స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిబ్బంది కొరతతో బాపట్ల మున్సిపల్ పెట్రోల్ బంక్‌లో సేవలకు అంతరాయం

బాపట్ల : జూలై 28 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పురపాలక సంఘం నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో సిబ్బంది కొరత కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కార్మికులు తెలిపారు. పెట్రోల్ బంక్‌లో మొత్తం 8 ఇంధన సరఫరా పంపులు ఉన్నప్పటికీ,ఒకేసారి కేవలం ఇద్దరు కార్మికులతోనే నిర్వహణ కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. అలాగే 24 గంటలపాటు నడిచే ఈ బంక్‌లో మొత్తం ఐదుగురు సిబ్బందితోనే విధులు నిర్వహించడం వల్ల సేవలు సకాలంలో అందించడం కష్టంగా మారిందని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా వాహనదారులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని, దీంతో పలువురు వినియోగదారులు చీలు రోడ్ సెంటర్‌లోని నమ్మకం కోన పెట్రోల్ బంక్ వైపు వెళ్లిపోతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ బంక్‌లో సేవలను మెరుగుపరచేందుకు తక్షణమే అదనపు సిబ్బందిని నియమించాలని, తద్వారా వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు పురపాలక అధికారులను కోరుతున్నారు.




# స్టువార్టుపురంలో ఆగని ఇసుక అక్రమ తవ్వకాలు





## ఒకవైపు లారీలతో మరోవైపు ట్రాక్టర్లతో ఇసుక అక్రమ తరలింపు

బాపట్ల : జూలై 28 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా ఈపూరుపాలెం పరిధి బాపట్ల మండలం స్టువార్టుపురం గ్రామం నందు లారీలతో బోయినవారిపాలెం రోడ్డు లో ట్రాక్టర్లతో జోరుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ ఈ అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. అధికారుల కళ్ళ ముందే ఇసుక ట్రాక్టర్లు చక్కర్లు కొడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమ ఇసుక తవ్వకాలపై అడ్డుకట్ట వేయాలనుకున్న ప్రతిపక్ష నాయకుడి ప్రయత్నం వృధా అవుతుంది .స్థానిక అధికారులు ,నాయకుల అండదండలతో జోరుగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్టు స్థానికంగా గుసగుస లాడుకుం టున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

# జి.ఓ. 396 ను కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి





## దస్తావేజు లేఖర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 28 (ప్రజా వీక్షణం)

జి.ఓ. 396 ను కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేయటంతోపాటు దస్తావేజు లేఖర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ రిజిష్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు నిర్వహిస్తున్న పెన్‌డౌన్ కార్యక్రమానికి మంగళవారం ఆయన సంఘీభావం తెలిపారు. వడ్డీ రఘురాం నాయుడు దస్తావేజు లేఖర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన జి.ఓ. ఎంఎస్. నెం.396 వల్ల దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్ల జీవనోపాధి దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు ప్రజలకు అత్యంత కీలకమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆస్తుల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు వారు ఎన్నో ఏళ్లుగా కష్టపడి సేవలందిస్తున్నారని, ప్రస్తుతం దస్తావేజు లేఖర్లు తమ హక్కుల కోసం రోడ్డెక్కి పెన్‌డౌన్ చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని తెలిపారు. జీవో 396పై ప్రభుత్వం పునఃసమీక్ష చేసి జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖర్లు న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన పెన్‌డౌన్ ఉద్యమానికి వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వడ్డీ రఘురామ్ నాయుడు స్పష్టం చేశారు. దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్ల జీవనోపాధికి భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రెల శ్రీనివాస్, దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బుద్ధవరపు సుబ్బారావు, సూర్యం, సంతోష్, ప్రకాష్, శ్రీనివాస్, ఏడుకొండలు, పవన్, ప్రసాద్, సునీత, ఆంజనేయులు, కృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో అప్రమత్తతతో పాటు ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలి..






## రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, పోలీసింగ్ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాలి -- జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్..

## దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ..

దేవరకద్ర జూలై 28 ప్రజావి క్షణం

నేరాల నియంత్రణలో అప్రమత్తతో పాటు ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని జిల్లా ఎస్పీ జానకి కోరారు. మంగళవారము వార్షిక తనిఖీలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మంగళవారం క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాలను పరిశీలించి, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ప్రజలకు న్యాయం అందించే తొలి కేంద్రంగా ఉండాలని, ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరిం చే దిశగా అధికారులు పనిచేయాలని ఆమె సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెంపొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు .పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల స్వభావం, పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసులు, వారెంట్‌ల అమలు, బీట్ వ్యవస్థ, నేరస్థుల కదలికలపై తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ముందస్తు చర్యల ద్వారా నేరాలను నివారించే విధంగా పని చేయాలని ఆమె ఆదేశిం చారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ శాఖ నిబం ధనలకు అనుగుణంగా నిర్వహిం చాలని ఆమె సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను వేగవంతం చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను పూర్తిగా విని చట్టపరమైన సలహాలు అందిస్తూ సత్వర చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చే బాధితులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో స్నేహపూర్వక వైఖరి అవలంబించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆమె తెలిపారు. అలాగే స్టేషన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణతో పాటు పోలీస్ స్టేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. సిబ్బంది క్రమశిక్షణ, సమయ పాలన, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు .అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి శాఖాపరమైన అవసరాలు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఆమెపేర్కొన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సిబ్బందితో సమన్వయం పెంచుకుంటూ సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించాలని ఎస్పీ ఆదేశించారు. తదుపరి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, దేవరకద్ర సబ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# సర్ ప్రక్రియ పట్ల జాగ్రత్తగా వహించండి.





## పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే..

దేవరకద్ర జులై 28ప్రజా వీక్షణం

సర్ ప్రక్రియ పట్ల బి ఆర్ఎస్ పార్టీకిచెందిన నాయకులు కార్యకర్తలు జాగ్రత్త వహించాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆల ప్రతి రెడ్డి,కోరారు. మంగళవారం మండల పరిధిలోని గద్దె గూడెం,కోయిల్ సాగర్, అడవి అజిలాపురం, బొల్లోని తండా గ్రామానికి చెందిన గ్రామాల వారీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్ ఛార్జ్ లతో ప్రత్యేకంగా సమావేశమై కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం పై,బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గణేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బాపట్లలో 9 వ రోజు దస్తావేజు లేకరుల పెన్ డౌన్

బాపట్ల: జూలై 28 ( ప్రజా వీక్షణం )

బాపట్ల రిజిస్టర్ కార్యాలయం వద్ద బాపట్ల దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 9వ రోజున కూడా పెన్ డౌన్ కార్యక్రమాని చేపట్టారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కారుమూరి నారాయణ ( బుజ్జి ) మాట్లాడుతూ ..... రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దస్తావేజు లేఖరుల ఉపాధిని కోల్పోకుండా జీవో 396 రద్దు చేయాలని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల రిజిస్టర్ కార్యాలయ డాక్యుమెంట్ రైటర్లు నిరవధిక పెన్ డౌన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి పి.వి. సందీప్ రెడ్డి ప్రత్యేక కథనం





## "పులిని కాపాడితే -- ప్రకృతిని కాపాడినట్టే!"

ఏలూరు, జూలై 28:(ప్రజా వీక్షణం)

"స్థానిక గిరిజనులు మరియు స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తూ పులుల భవిష్యత్తును సురక్షితం చేయడం" అనే ప్రధాన నినాదంతో ఈ ఏడాది ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ.. ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. పాపికొండలు అభయారణ్యం పరిధిలో పులుల సంచారం పెరుగుతుండటంతో అటవీ శాఖ అధికారులు సర్వసన్న ద్ధమయ్యారు. ప్రపంచ పులుల దినోత్సవం -- ప్రాముఖ్యత ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. పులుల సంరక్షణ అవసరాన్ని ప్రపంచానికి చాటిచెప్ప డం, వాటి సహజ నివాసాలను రక్షించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ సదస్సులో 13 దేశాలు కలిసి ఈ దినోత్సగాన్ని ప్రకటించాయి. ఆహార గొలుసులో అగ్రస్థానంలో ఉండే పులి (టాప్ ప్రేడటర్ ), అటవీ పర్యావరణ సమతుల్యతను కాపాడట ంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా అటవీశాఖ అధికారి పి.వి. సందీప్ రెడ్డి తెలిపారు. తూర్పు గోదావరి - ఏలూరు సరిహద్దుల్లో పెద్దపులి సంచారం జిల్లా అటవీశాఖ అధికారి పి.వి. సందీప్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. గత ఆరు నెలలు గా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చిన ఒక పెద్దపులి పాపికొండలు నేషనల్ పార్క్ పరిధిలో అడుగుపెట్టింది. ప్రస్తుతం ఈ పెద్దపులి ఏలూరు, పోలవరం మరి యు తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలంలోని కరిచెర్ల గూడెం, మాతంగిమెట్ట ప్రాంతా ల్లో సంచరిస్తున్నట్లు అధికారులు నిరంతరం ట్రాక్ చేస్తున్నారు. పులులు ఉన్న అడవులు ఆరోగ్యకరమైన పర్యావరణానికి సూచికలని, అయితే అక్రమ వేట అటవీ నాశనం, మానవ-వన్యప్రాణి సంఘర్షణల వల్ల పులుల సంఖ్య గతంలో తగ్గిందని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో అటవీ శాఖ ముందస్తు సన్నద్ధత సంచరిస్తున్న పులి వల్ల ఇప్పటివరకు ప్రజలకు ఎలాంటి హాని జరగనప్పటికీ, జనావాసాల వైపు వస్తే దానిని సురక్షితంగా బంధించడానికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సర్వసన్నద్ధంగా ఉంది. ప్రభుత్వ ప్రత్యేక చర్యలు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి మరియు అటవీ-పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో వన్యప్రాణుల రక్షణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. టెక్నాలజీ వాడకం : పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించడానికి థర్మల్ డ్రోన్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ, మరియు కెమెరా ట్రాప్‌లను వినియోగిస్తున్నారు. ప్రత్యేక బృందాలు : పులిని సురక్షితంగా బంధించేందుకు ట రాంక్విలైజింగ్ టీమ్‌లు, ప్రత్యేక కేజ్‌లు, మరియు రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి. పుణే, తడోబా నిపుణుల సేవలను కూడా తీసుకుంటున్నారు. మానవ-వన్యప్రాణి సంఘర్షణలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ను అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో పులుల సంఖ్య -- గణాంకాలు రాష్ట్రంలో చేపట్టిన పులుల గణన మరియు మానిటరింగ్ వివరాలు ఇలా ఉన్నాయి: సంవత్సరం మరియు పులుల సంఖ్య ప్రకారం 2006 (సెన్సస్) 95 2010 (సెన్సస్) 7 2 2014 (సెన్సస్) 68 2018 (సెన్సస్) 48 2022 (సెన్సస్) 63 2023--24 (ఫేజ్-ఐవి మానిటరింగ్)87 పెద్దపులి స్వభావం మరియు పాదముద్రల గుర్తింపు టెరిటరీ : సాధారణంగా ఒక్కో మగ పులి 50 నుండి 100 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతాన్ని తన సరిహద్దుగా ఏర్పాటు చేసుకుంటుంది. ప్రత్యేక చారలు : మనుషుల వేలిముద్రల లాగే ప్రతి పులి శరీరంపై, చర్మంపై ఉన్న చారల అమరిక ఎంతో ప్రత్యేకమైనది. ఏ రెండు పులుల చారలు ఒకేలా ఉండవు. రాత్రి చూపు మరియు గర్జన : మనుషుల కంటే పులుల రాత్రి చూపు సామర్థ్యం 6 రెట్లు ఎక్కువ. వీటి గర్జన 3 కిలోమీటర్ల దూరం వరకు వినిపిస్తుంది. లింగ నిర్ధారణ : మగ పులి : పాదముద్ర చతురస్రాకారంలో వేళ్ల గుర్తులు గుండ్రంగా పెద్దవిగా ఉంటాయి. ఆడ పులి : పాదముద్ర దీర్ఘచతు రస్రాకారంలో (రిక్టాంగ్యులర్ ), వేళ్ల గుర్తులు అండాకారంలో కొద్దిగా కోసుగా ఉంటాయి.పులులను సంరక్షి ంచడం అంటే కేవలం ఒక జంతు వును కాపాడటం కాదు; పర్యావరణ వ్యవస్థను, భూగర్భ జలాలను మరియు ఆహార గొలుసును పూర్తిగా రక్షించడమే. "పులిని కాపాడితే -- ప్రకృతిని కాపాడినట్టే!" కాబట్టి ప్రజలందరూ వన్యప్రాణుల రక్షణలో భాగస్వాములు కావాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# బుట్టాయగూడెం మండలంలో పిడుగుపాటుకు ఐదు పశువులు మృతి..

## బాధిత రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి : పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు డిమాండ్

బుట్టాయగూడెం జులై 28(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం పంచాయతీ ఇనుమూరు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గుర్రె కారం సింగరాజు, చీమల ముత్యాలరావు, పాయం పాపారావులకు చెందిన మూడు గిత్తలు, రెండు ఆవులు మొత్తం ఐదు పశువులు మృతి చెందడం అత్యంత బాధాకరమని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిడుగుపాటుతో పశువులను కోల్పోయిన రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే ఘటన స్థలాన్ని పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు తక్షణమే పూర్తి స్థాయి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు.



# శుద్ధి చేసిన మురుగు నీటి పునర్వినియోగానికి కార్యాచరణ రూపొందించాలి

## కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 28 (ప్రజా వీక్షణం న్యూస్)

గ్రేటర్ వరంగల్ యూజీడీ ప్రాజెక్టు కింద ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసే మురుగు నీటిని సరస్సుల పునరుజ్జీ వనం, ఉద్యానవనాలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థ లు తదితర అవసరాలకు సమర్థవంతంగా పునర్వి నియోగం చేసుకునేలా కార్యాచరణ రూపొందించా లని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో సంబంధిత శాఖలు, నిపు ణులు, స్టేక్‌హోల్డర్లతో చర్చించి శుద్ధి చేసిన నీటి వినియోగంపై సూచనలు స్వీకరించారు. ప్రస్తుతం చెరువుల పునరుద్ధరణకు వినియోగిస్తున్న శుద్ధి చేసి న నీటిని భవిష్యత్తులో ప్రత్యామ్నాయ జల వనరు గా విస్తృతంగా ఉపయోగిం చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# డీపీఆర్ లు త్వరగా సిద్ధం చేసి కేంద్రానికి పంపాలి





## ఎంఏయుడి కార్యదర్శి డాక్టర్ టి.కె. శ్రీదేవి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 28 (ప్రజా వీక్షణం న్యూస్)

వరంగల్ మహానగర అభి వృద్ధికి సంబంధించిన ప్రధా న ప్రాజెక్టుల డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ (డీపీఆర్‌లు) నాణ్యతతో త్వరితగతిన సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వా నికి పంపాలని ఎంఏయుడి కార్యదర్శి డాక్టర్ టి.కె. శ్రీదేవి అధికారులను ఆదే శించారు. ఖిలా వరంగల్ మోటు చెరువుల పునరుజ్జీ వనం, హనుమకొండ సీబీడీ, వేయి స్తంభాల దేవాల యం మాడవీధుల అభివృ ద్ధి, హనుమకొండ,వరంగల్ బస్‌స్టేషన్ల ఆధునీకరణ పనుల పురోగతిని సమీక్షి స్తూ, సమన్వయంతో నాణ్యతా ప్రమాణాల మేరకు పనులు వేగవంతం చేయాలని సూచించారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెలంగాణ రాష్ట్రంలో కూడా అమల్లోకి తీసుకురావాలి ..

దేవరకద్ర జులై 28 ప్రజా వి క్షణం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని బిజెపి నాయకులు కోరారు. మంగళవారం బిజెపి నాయకులు నియోజకవర్గం పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో తాసిల్దార్ కు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ పథకం అమల్లోకి వస్తే రైతు ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం, సెంట్రల్ గవర్నమెంట్ రెండు ప్రభుత్వాల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుంది. విపత్తుల నుంచి రైతు నష్టపోయినప్పుడు ఈ పథకం వర్తిస్తుంది. కౌకుంట్ల మండల తహసిల్దార్ సుందర్ రాజ్ కి వినతి పత్రం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు . నంబి రాజుగారు, జిల్లా కార్యదర్శి సంగల రవీందర్ రెడ్డి , మండల అధ్యక్షులు బదుగుల రాజేశ్వర్ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు గొల్ల ఆంజనేయులు , గద్వాల రవీందర్ రెడ్డి , సూది రెడ్డి అశోక్ వర్ధన్ రెడ్డి , బుచ్చి రెడ్డి , ఈశ్వర్ , బాలరాజు , వెంకటయ్య వడ్ల. బాలరాజ్ చారి ,కోట్ల శ్రీనివాస్ రెడ్డి గారు, భాస్కర్ , హరి , రొట్టె గుండా రెడ్డి ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఫసల్ బీమా యోజన పథకం అమల్ చేయండి..

దేవరకద్ర జులై 28 ప్రజా విక్షణం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమౌంట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ దేవరకద్ర మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కృష్ణంరాజు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన (పంటల బీమా పథకం )తెలంగాణలో కూడా అమలు చేయాలని స్థానిక తాహా సిల్దార్ మహమ్మద్ హర్షద్, వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ సీనియర్ నాయకులు యజ్ఞం భూపాల్ రెడ్డి దేవన్నసాగర్ బిజెపి శేఖర్ కెపిఆర్ అధ్యక్షుడు రాజు మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ నాగిరెడ్డి శ్రీశైలం చారి శివారెడ్డి మండ్ల వెంకటేష్ అరుణ్ గుజ్జుల కురుమన్న సమీర్ మండలానికి చెందిన వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.




## నేడు దేవరకద్రకు తీన్మార్ మల్లన్న రాక..

### సభను విజయవంతం చేయండి..

దేవరకద్ర జులై 28 ప్రజా విక్షణం



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 29న జరిగే టి ఆర్ పి తెలంగాణ రాజ్యాధికార పార్టీ బహిర ంగ సభను జయప్రదం చేయాలని జిల్లా టి ఆర్ పి ప్రధాన కార్యదర్శి వర్మ ముదిరాజ్, మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర టి ఆర్ పి అధ్యక్షు లు తీన్మార్ మల్లన్న వస్తున్నా రని అలాగే ఆయనతోపాటు జిల్లా నాయ కులు పాల్గొంటారని ఆయన తెలిపా రు. ఈ సభ స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సభను జయప్ర దం చేసేందుకు బీసీ సంఘం నాయకుల ందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పులుల సంరక్షణతోనే అడవులు, జీవవైవిధ్యం పరిరక్షణ సాధ్యం

### మంత్రి కొండా సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 28 (ప్రజా వీక్షణం న్యూస్)



అంతర్జాతీయ పులుల దినోత్సవం (జూలై 29) సందర్భంగా మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలి పారు. అడవుల పరిరక్షణ లో పులు ల పాత్ర కీలకమ ని పేర్కొన్నా రు. దేశంలో ప్రస్తుతం 3,682 పులులు ఉన్నాయని, ప్రపంచ పులు ల్లో 75 శాతం భారతదేశం లోనే ఉండటం గర్వకారణ మన్నారు. తెల ంగాణలో కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ల లో పులుల సంరక్ష ణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతో ందని, ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణ లో భాగస్వాము లు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

## హెపటైటిస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ అశోక్

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 28 (ప్రజా వీక్షణం)

హెపటైటిస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహనను పెంపొందించి, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ టి.అశోక్ సూచించారు. స్థానిక క్యాంపస్‌లోని ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ హెపటైటిస్ అనేది కాలేయాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వైరస్‌ల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించటంతో పాటు సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని చెప్పారు. హెపటైటిస్-బి టీకా వేయించుకోవడం, కలుషిత సూదులు, రేజర్ల వినియోగాన్ని నివారించడం, అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్. ప్రశాంతి, డాక్టర్ కె.వి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ హెపటైటిస్ నిర్మూలనలో ప్రజల్లో అవగాహన కల్పించడం, టీకాలపై చైతన్యం తీసుకురావడం, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స ఎంతో కీలకమని తెలిపారు. సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, బి.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన

### విద్యా వెలుగులు పంచాం... మా జీవితాల్లో కూడా వెలుగులు నింపాలంటూ వినూత్న నిరసనతో ప్రభుత్వానికి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 28 (ప్రజా వీక్షణం)

రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రాబోయే అధ్యాపకుల నియామకాల్లో వారి సేవా కాలాన్ని పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేస్తున్న ఆందోళన మంగళవారం ఏడో రోజుకు చేరుకుంది. ఆందోళనలో భాగంగా అధ్యాపకులు విద్యా వెలుగులు పంచాం... మా జీవితాల్లో కూడా వెలుగులు నింపండి అనే సందేశంతో వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతుల్లో వెలుగులను ప్రతిబింబించే కొవ్వొత్తి దీపాలు, పట్టుకుని విద్యార్థుల భవిష్యత్తుకు తాము అందించిన జ్ఞానదీపాన్ని గుర్తుచేశారు, తమ జీవితాల్లో కూడా ప్రభుత్వం న్యాయం అనే వెలుగును నింపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోకాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు హీరా బట్టు, పి.ప్రశాంతి, లిఖిత, శ్రీరాముడు, బాబులు, ఎఫ్రైమ్ బాబు, పుత్రయ్య, రమణ, సురేష్, ప్రదీప్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## పోచమ్మ ఆలయంలో దొంగల బీభత్సం

### బంగారు, వెండి ఆభరణాల చోరీ

రంగారెడ్డి,జూలై28( ప్రజా వీక్షణం ):

జిల్లాలోని గండిపేట్ మండలం ఖానాపూర్ పోచమ్మ ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ప్రసిద్ధ పోచమ్మ తల్లి దేవాలయంలో అర్ధరాత్రి చొరబడిన దుండగులు.. గుడిని గుల్ల చేశారు. అమ్మవారి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు హుండీని దోచుకెళ్లారు. దోపిడీ విలువ సుమారు రూ.20 లక్షల పైనే ఉంటుందని అంచనా. ఆధారాలు దొరక్కుండా ఆలయంలోని సీసీ కెమెరాల డీవీఆర్ కూడా దుండగులు మాయం చేశారు. పక్కా పథకం ప్రకారం, ఆలయ రూట్ మ్యాప్‌పై అవగాహన ఉన్నవారే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని ఆలయ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో దర్యాప్తు ప్రారంభించారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. దొంగల కోసం గాలింపు చేపట్టారు. అమ్మవారి సొత్తును దోచుకెళ్లిన పాపాత్ములను వెంటనే పట్టుకోవాలని భక్తులు, గ్రామస్థుల డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు

### 58వ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం

### హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 28 (ప్రజా వీక్షణం న్యూస్)

తెలంగాణ రాజ్యాధికార పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి చేపడుతు న్న కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం హన్మకొండ లో భారీ చేరికలు జరిగా యి. నగరంలోని 58వ డివిజన్‌కు చెందిన పలు వురు నాయకులు తెలంగా ణ రాజ్యాధికార పార్టీలో చేరారు. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు సమక్షంలో పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన కార్యక్రమంలో మాచర్ల చేరాలు, ఇల్లందుల ఉపేందర్, జూపాక కోటి, ఎడ్ల కిషన్, ఇనుముల దయాకర్, బాలరాజు తది తరులు పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలు, బహుజ న రాజ్యాధికార సిద్ధాంతా లకు ఆకర్షితులై 58వ డివి జన్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు పార్టీలో చేర డం సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి డివిజన్, గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కెబి పాలెంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

బాపట్ల : జూలై 28 ( ప్రజా వీక్షణం )

మంగళవారం బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కేబి పాలెం గ్రామం 121వ బూత్ లో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి గురించి టీడీపీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు.రాష్ట్రంలో మెగా డీఎస్సీ, పోలవరం పనులు వేగవంతం, అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్,తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవే కాకుండా రహదారుల నిర్మాణం, రాజధాని అమరావతి పనులు వేగవంతం,కోటి 50 లక్షలతో బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నిర్మాణం,97 కోట్లతో బీచ్ పనులు వేగవంతం ఇలా రాష్ట్రంలోనూ,బాపట్ల నియోజకవర్గంలోనూ సంక్షేమ అభివృద్ధి రెండింటిలోను పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకి,శాసనసభ్యులు నరేంద్ర వర్మకి కొండుభోట్లవారిపాలెం గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.బాపట్ల మండలం కేబి పాలెం గ్రామంలో ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఫొటోస్ ను మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని జీవన్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం. కొండలు,బూత్ ఇంచార్జి మార్పు.ప్రతాప్ మండల తెలుగు యువత అధ్యక్షుడు మార్పు. ఆనంద్,బడుగు.లుదియా పసుమర్తి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవ రావును మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 28 (ప్రజా వీక్షణం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు కుటుంబ సభ్యులతో కలిసి వరంగల్--హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయం వరంగల్ కోట, భద్రకాళి ఆలయం, పోతన విజ్ఞాన పీఠాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హరిత హోటల్‌లో కాకి మాధవరావు, ఆయన కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ పర్యటనలో ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి కె. సునీత, ఐఏఎస్, మాజీ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి ప్రవీణ్ కుమార్ కొలవెంతి, ఐఏఎస్ (రిటైర్డ్) తెలంగాణ మాజీ ప్రధాన కార్యదర్శి కె. ప్రదీప్ చంద్ర, ఐఏఎస్ (రిటైర్డ్) తది తరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# నందిగామలో సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.. 120 మందికి సేవలు!






నందిగామ, జులై 28:(ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సంజీవని హాస్పిటల్ నిర్వాహకులు, ప్రముఖ జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ బొగ్గవరపు దివ్య (ఎం బి బి ఎస్ , ఎండీ ) సూచనలు మరియు మార్గదర్శక త్వంలో నిర్వహిం చిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. సంజీవని వైద్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 120 మంది రోగులకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సేవలు అందించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొన్న బాధితుల కు అత్యాధునిక పరికరాలతో వైద్య పరీక్షలు చేశారు. ప్రతీ ఒక్కరికి ఉచితంగా ఈసీజీ (ఈసీజీ ) మరియు టూడి ఎకో పరీక్షలు నిర్వహించారు. అలాగే షుగర్, బీపీ మరియు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు చేసి, వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బొగ్గవరపు దివ్య మాట్లాడుతూ.. "ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవనశైలి కారణంగా గుండె జబ్బులు, బీపీ, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు చిన్న వయ స్సులోనే ఎక్కువవుతున్నాయి. సకాలం లో వైద్య పరీక్షలు చేయించు కోవడం ద్వారా పెద్ద ప్రమాదాల నుండి బయట పడవచ్చు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో కూడా సంజీవని హాస్పిటల్ తరఫున మరిన్ని సామాజిక వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని తెలిపారు. ఉచితంగా నాణ్యమైన వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినందుకు గాను స్థానిక ప్రజలు మరియు రోగులు డాక్టర్ దివ్య గారికి, సంజీవని హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోపు అక్రమ ఫ్లెక్సీలు తొలగించాలి

## జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 28 (ప్రజా వీక్షణం న్యూస్)

గ్రేటర్ వరంగల్ లో అను మతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బిల్ బోర్డు లు, బ్యానర్ల ను ఆగస్టు 15 లోపు పూర్తిగా తొలగించా లని జీడబ్ల్యూఎంసీ కమిష నర్ టి. వెంకన్న అధికారు లను ఆదేశించారు. నిబంధ నలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించా రు. నగర సుందరీకరణలో భాగంగా తదుపరి దశలో అక్రమ వాల్ రైటింగ్స్, పోస్ట ర్లను తొలగించి ఆకర్షణీయ మైన వాల్ పెయింటింగ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



# ప్రోత్సహిస్తే సత్తా చాటుతా:... వ్యాయామ ఉపాధ్యాయుడు వేమూరి అజయ్ కుమార్

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో అసాధారణ ప్రతిభ.. జాతీయ స్థాయికి క్రీడాకారులు

పెనుగంచిప్రోలు, జూలై 28 (ప్రజా వీక్షణం):

జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు సాధించేలా అంకితభావంతో తర్ఫీదు ఇస్తున్న ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయుడు వేమూరి అజయ్ కుమార్ క్రీడా రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయ వర్గాల్లో సుపరిచితులైన ఆయన.. తాను పనిచేసి ఓన ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులను అత్యుత్తమ క్రీడాకారులు గా తీర్చిదిద్దడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు .1984--85 సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లా గోపన్నపాలెంలో ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పూర్తి చేసిన అజయ్ కుమార్, పలు పాఠశాలల్లో పిఈటీగా సేవలు అందించి విద్యార్థులను ఎన్నో వేదికలపై విజేతలుగా నిలిపారు. నందిగామ శ్రీ చైతన్య స్కూల్‌లో పనిచేసినప్పుడు షటిల్ బ్యాడ్మింటన్‌లో విద్యార్థులను జిల్లా స్థాయిలో రన్నర్స్‌గా నిలిపారు. చందర్లపాడు మండలం మునగాలపల్లి సెయింట్ లూసి పాఠశాలలో పనిచేసిన కాలంలో గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14, 17 అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులను జిల్లా, రాష్ట్ర స్థాయిలకు ఎంపికయ్యేలా చేశారు. అలాగే త్రో-బాల్ అండర్-14 విభాగంలో విద్యార్థులను జాతీయ స్థాయికి తీసుకువెళ్లడం ఆయన పట్టుదలకు నిదర్శనం. నందిగామ మండలం లింగాలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యా వాలంటీర్‌గా సేవలు అందించిన సమయంలో, జగ్గయ్యపేటలో జరిగిన సెంట్రల్ జోన్ పోటీలకు ఈ పాఠశాల విద్యార్థులు పలు క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపిక య్యారు. అలాగే పెనుగంచిప్రోలు మండలం తపోవన్ విద్యాలయంలో పిఈటీగా పనిచేసినప్పుడు విద్యార్థులను స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడంలో ఆయన కార్యదీక్షత ఎంతో ప్రశంసనీయం .ఆయన చేసిన సేవలకు గాను పలు ప్రతిష్టాత్మక అవార్డులు సొంతం చేసుకున్నారు. 1988 సంవత్సరంలో నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో నిర్వహించిన చెడుగుడు (కబడ్డీ) పోటీల్లో బెస్ట్ ఎంపైరింగ్ అవార్డు పొందారు. 1990లో పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు హెచ్ఏయూపీ పాఠశాలలో రాధా-రంగా మిత్రమ ండలి ఆధ్వర్యంలో జరిగిన చెడుగుడు పోటీల్లో బెస్ట్ రిఫరీ అవార్డు అందుకుని ఘన సన్మానం పొందారు. 1991లో జగ్గయ్యపేట శ్రీ సత్యసాయి క్రికెట్ టోర్నమెంట్‌లో బెస్ట్ ఎంపైర్‌గా, 1993లో జూనియర్ కాలేజ్ వైరా వారు నిర్వహించిన క్రీడా పోటీల్లో బెస్ట్ ఎంపైరింగ్ అవార్డును దక్కించుకున్నారు. మునగాలపల్లి సెయింట్ లూసి పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడు అవార్డును కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలంటే ప్రత్యేక శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థికి ఏ క్రీడపై ఆసక్తి ఉందో గుర్తించి, తగిన తర్ఫీదు ఇస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తే తన సత్తా ఏంటో నిరూపించుకుంటానని అన్నారు. క్రీడల పట్ల విద్యార్థులకు ముందుగా నియమ నిబంధనలు



(రూల్స్) వివరించిన తర్వాతే శిక్షణ ఇస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడపై పూర్తి క్రమశిక్షణతో, శిక్షకుల సూచనలను పాటిస్తే విజయాలు సాధించడం సులభతరమవుతుందని తెలిపారు. విద్యకు ఎంత ప్రాధాన్యత ఉందో, క్రీడలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని.. ఇవి విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 28 (ప్రజా వీక్షణం)

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 1వ వార్డు గణేష్ నగర్లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని బాబ్జి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా, అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, ఆకాశపు స్వామి, సబ్నీవీసు కృష్ణమోహన్, సూరిబాబు, కళ్యాణం రామచంద్రరావు, ఎస్‌కే బాజీ, దాట్ల జగన్నాథరాజు, శ్రీరాముల విజయలక్ష్మి, మొండెం లీల, ఎస్‌కే మేరా, కిలాడి సాయి, హాసీన్, రావాడ ప్రసాద్‌రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తూర్పుకాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియముతులైన కలిశెట్టి తాతారావు

## తాతారావుని సత్కరించిన వడ్డి రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 28 (ప్రజా వీక్షణం)




తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కలిశెట్టి తాతారావు తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతారావు తన నియామకానికి సంబంధించిన వివరాలను వడ్డి రఘురామ్ నాయుడికి తెలియజేయగా, ఆయన హర్షం వ్యక్తం చేస్తూ తాతారావుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ సమాజంలో విద్యా వికాసం, యువతలో చైతన్యం, విద్యార్థుల ప్రోత్సాహం, సామాజిక ఐక్యత కోసం సంఘం మరింత చురుకుగా పనిచేయాలనిసూచించారు. తూర్పుకాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం సేవా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని, విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని వడ్డి రఘురామ్ నాయుడు ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి కృషి చేసే ప్రతి సంస్థకు, సంఘానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. జిల్లా అధ్యక్షుడు కలిశెట్టి తాతారావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా విద్య, సామాజిక సంక్షేమం, యువత అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వివరించారు. ఈ భేటీలో సంఘ ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన జిల్లా అధ్యక్షుడు తాతారావుకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాతారావుని పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తానేటి అజయ్, సత్తిబాబు, అఖిల్, వింజమూరి శ్రీను, బూడి ప్రసాద్, రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవ శాంతి యుత మహాదీక్షలను విజయవంతం చేయాలి

## ఈర్ల కుమార్ మాదిగ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 28 (ప్రజా వీక్షణం న్యూస్)

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 3 నుంచి 7 వరకు నిర్వహించే శాంతియుత మహాదీక్షలు, ఆగస్టు 10న హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టను న్న నిరసన ర్యాలీని విజ యవంతం చేయాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మతం మారినా కుల వివక్ష తొలగి పోదని, దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధంగా ఎస్సీ హోదా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

29 బుధవారం, జులై 2026

7

www.prajaveekshanam.in

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బోర్రంపాలెంలో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం' (డోర్-టూ-డోర్) కార్యక్రమం

**టీ నర్సాపురం:జులై 28(ప్రజా వీక్షణం)**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజల్లోకి దూసుకుపోతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం టీ నర్సాపురం మండలం, బోర్రంపాలెం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా 'డోర్-టూ-డోర్' (ఇంటింటికి తెలుగుదేశం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గండబోయిన శ్రీను, బోర్రంపాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శివంగుల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గండబోయిన వెంకట్రావు, గుండా కాసిం, బోర్రంపాలెం యువ నాయకులు జంగాల సత్తిబాబు, టీ నర్సాపురం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు గుట్ల రామారావు మరియు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ నాయకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణను తెలియజేస్తూ ఈ డోర్-టూ-డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజాక్షేత్రంలో టీడీపీ సీనియర్ నాయకుడు శీలం వెంకటేశ్వర రావు చురుకైన పాత్ర!









### ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయాలను ప్రతీ గడపకూ తీసుకెళ్లేలా నాయకులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం.

### వెలగపాడులో ఘనంగా 'డోర్ టో డోర్' కార్యక్రమం ..... కూటమి ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ పాలనపై ప్రజలకు వివరణ!

**టీ నర్సాపురం, (వెలగపాడు):జులై 28(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం వెలగపాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' (డోర్ టో డోర్) కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు లు శీలం వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జోనుబోయిన భాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లు, అభివృద్ధి కార్యక్రమాలను నాయ కులు ప్రతి ఇంటికీ తిరిగి ప్రజలకు వివరించారు .అర్హులందరికీ అందుతున్న సంక్షేమ ఫలాలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరుపై గ్రామస్తులు సంతృప్తి వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో గడప గడప తిరిగారు.

## వంజీరి గ్రామపంచాయతీలో హరితహారం కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్ హరిత....

**సిర్పూర్ కాగజనగర్ ప్రతి నిధి: జూలై 28 ( ప్రజావీక్ష ణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజనగర్ మండలం, వంజీరి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదిక వద్ద జిల్లా కలెక్టర్ హారిత ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హారిత మొక్కలు నాటి వాటికి నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ హారిత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు హరితహారం ఎంతో కీలకమైన కార్యక్రమమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాలని సూచించారు. మొక్కల సంరక్షణ ద్వారానే పచ్చదనాన్ని పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ దత్తాత్రేయ, ఎంపీడీవో ఉజ్వల్ కుమార్, ఏపీఓ చంద్రశేఖర్, టీఏ గులాబ్ సింగ్, గ్రామ సర్పంచ్ గౌత్రే లక్ష్మి, ఉప సర్పంచ్ భారత్, గ్రామ కార్యదర్శి శ్వేతా రాణి, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.



## 37 ఏళ్ల నిరంతర విద్యాసేవకు విశ్రాంతి:.....

### హెచ్.ఎం. షేక్ మహమ్మద్ ఆలీకి ఘన సన్మాన కార్యక్రమం

**చింతలపూడి:జులై 28(ప్రజా వీక్షణం)**

వృత్తినే దైవంగా, పాఠశాలే దేవాలయంగా భావించి, సమాజమనే ఉద్యానవనంలో ఎంతోమంది విద్యార్థులను విద్యాకుసుమాలుగా పూయించి, వారి ఉన్నత భవిష్యత్తుకు ఉత్తమ బాటలు వేసిన షేక్ మహమ్మద్ ఆలీ (బి .ఎస్సీ , బి .ఈడీ) సుదీర్ఘ సేవల అనంతరం ఉద్యోగ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలం, బోర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, సుమారు 37 వసంతాల పాటు విద్యాశాఖలో దిగ్విజయంగా విధులను నిర్వహించి ఈ నెల 31-07-2026 తేదీన పదవీ విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన విశిష్ట సేవలను కొనియాడుతూ, ఆత్మీయులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వచ్చే నెల 02-08-2026 (ఆదివారం) మధ్యాహ్నం 12:00 గంటలకు చింతలపూడిలోని వెలమపేట వద్దగల ఆర్ కె కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన మహోత్సవానికి ఆత్మీయులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి, వారి ఆతిథ్యాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన భార్య షేక్ మెహరూన్, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు కోరారు. సభ అనంతరం విచ్చేసిన వారందరికీ మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 94412 76396 నంబరును సంప్రదించగలరు అని తెలిపారు.



## ఆయుష్ యోగ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: వర్ల రామయ్య

**నందిగామ, జూలై 28 (ప్రజా వీక్షణం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యోగ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, భవిష్యత్తు మరియు గౌరవ వేతనాల పెంపు కోరుతూ ఆయుష్ యోగ టీచర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరుమలయ్య మంగళవారం తెదేపా రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో సేవలు అందిస్తున్న యోగ టీచర్లకు తగిన గుర్తింపునిస్తూ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. టీచర్ల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన తెదేపా రాష్ట్ర నాయకులు వర్ల రామయ్య, వారి సమస్యలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో రానున్న రోజుల్లో అమలు కానున్న నూతన పథకాలకు సంబంధించిన శుభవార్తను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 936 మండలాల్లో 'సంజీవిని ప్రాజెక్ట్' మరియు 'పీఎం శ్రీ పథకాలను అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి మండలంలోని పీఎం శ్రీ పాఠశాలలో ఒక యోగ టీచర్‌ను, అలాగే ప్రతి ఆసుపత్రికి ఒక యోగ టీచర్ చొప్పున నియామకాలు చేపట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వర్ల రామయ్య స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రంలోని యోగ నిపుణులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## తల్లికి వందనం పథకం ప్రతి విద్యార్థి కి అందాలి : జిల్లా కలెక్టర్

**బాపట్ల : జూలై 28 ( ప్రజా వీక్షణం )**



తల్లికి వందనం పథకం ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపా రు.తల్లికి వందనం పథకం ,వాట్సాప్ గవర్నెన్స్ అమలు తీరుపై జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. తల్లికి వంద నం నగదు పంపిణీ బాపట్లలో సమర్థంగా సాగిందని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారులైన విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాలకు నగదు చేరిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల కేవలం 5,986 మందికి నగదు చేరక పోవడంపై ఆరా తీశారు. తక్షణమే పరిష్కరించి లబ్ధిదారులకు నగదు అందేలా చూడాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలలో విస్తృతంగా చైతన్యం తీసుకురా వాలన్నారు. వాట్సాప్ పరిపాలనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లిన సేవలు సద్వినియోగం చేసుకునేలా చైతన్య పరచాలన్నారు. ఇంకొల్లు మండలంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రజలకు బాగా అందుతుండగా, చీరాల మండలంలో సరిగా అందకపోవడంపై అరా తీశారు. ప్రతి మండలంలో వంద చొప్పున సేవలు జరగాలని ఆయన సూచించారు. సచివాలయాల ద్వారా ప్రజలలోకి వాట్సాప్ గవర్నమెంట్ సేవలను తీసుకువెళ్లాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్,డీఈవో శ్రీనివాసు సింగ్,స్వర్ణ గ్రామ, వార్డ్ సచివాలయాల ఇంచార్జ్ అధికారి రాజేష్,ఎంపీడీవోలు, ఎంఈఓ లు,తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,జూలై28( ప్రజా వీక్షణం ):**

అంతర్జాతీయ, భౌగోళిక, రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. మంగళవారం పసిడి ధరలు భారీ తగ్గుదల నమోదు చేశాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,44,170గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.1690 మేర తగ్గింది.. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,32,150గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.1550 మేర తగ్గింది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. కిలోకు ఐదు వేల రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడల్లో కిలో వెండి ధర రూ.2,35,000గా ఉంది.

## సమస్యల పరిష్కారం కోసం పోరుబాట

### జంతర్ మంతర్ వద్ద జర్నలిస్టుల ఆందోళన

**న్యూఢిల్లీ,జూలై28( ప్రజా వీక్షణం ):**

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన జర్నలిస్టులు ఢిల్లీ జంతర్ మంతర్‌లో ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ధర్నాలో మాట్లాడారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌లను పునరుద్ధరించాలని, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్రం తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# హైదరాబాద్‌లో ఫేక్ కాల్ సెంటర్ స్కామ్

## కోట్ల రూపాయాల సైబర్ మోసం-కీలక నిందితుడిని అరెస్ట్ చేసిన ఇడి

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

హైదరాబాద్ కేంద్రంగా నడిచిన అంతర్జాతీయ ఫేక్ కాల్ సెంటర్ స్కామ్‌లో కీలక నిందితుడిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ప్రధాన సూత్రధారి వికాస్ కుమార్ నిమార్ అలియాస్ మిస్టీ.. అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని కోట్ల రూపాయల సైబర్ మోసానికి పాల్పడ్డాడు. దీంతో వికాస్‌ను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఫేక్ కాల్ సెంటర్‌కు సంబంధించి మాదాపూర్ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఇంటర్‌పోల్ ద్వారా అమెరికా ఎంబసీ అందించిన సమాచారంతో సీబీఐ గతంలోనే కేసు నమోదు చేసింది. 2023లో ఈసీఐఆర్ నమోదు చేసి మనీలాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. హైదరాబాద్, విశాఖపట్నం, లఖ్‌నవూతో పాటు పలు నగరాల్లో నకిలీ కాల్ సెంటర్లను వికాస్ నిర్వహించాడు. ఈ ముఠా.. టెక్నికల్ సపోర్ట్ పేరుతో విదేశీయులను నమ్మించి భారీ మొత్తంలో డబ్బు కాజేసింది. ప్రభుత్వ సంస్థలు, ప్రముఖ ప్రైవేట్ కంపెనీల అధికారుల మంటూ బాధితులకు ఫోన్ కాల్స్ చేసి నిందితుడు బెదిరింపులకు పాల్పడినట్లు విచారణలో బయటపడింది. వికాస్.. కంప్యూటర్ వైరస్‌లు, బ్యాంక్ ఖాతా సమస్యలు, సెక్యూరిటీ అలర్ట్‌ల పేరుతో అమెరికన్లను భయపెట్టి డబ్బు వసూలు చేశాడని.. గిఫ్ట్ కార్డులు, డిజిటల్ పేమెంట్ల రూపంలోనూ బాధితుల నుంచి నగదు సేకరించినట్లు దర్యాప్తులో తేలింది. సేకరించిన డబ్బును క్రిప్÷-టోకరెన్సీగా మార్చి ఆధారాలు లేకుండా ప్రయత్నించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. క్రిప్÷-టో ఆస్తులను ఎక్స్ఛేంజ్‌లు, హవాలా తరహా నగదు సెటిల్‌మెంట్ నెట్‌వర్క్‌లు, బ్యాంకింగ్ మార్గాల ద్వారా భారత కరెన్సీగా మార్చినట్లు విచారణలో బయటపడింది. వీసీ సొల్యూషన్స్ పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి మోసపూరిత డబ్బును చట్టబద్ధ ఆదాయంగా చూపించే ప్రయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. వీసీ సొల్యూషన్స్ బ్యాంక్ ఖాతాల్లో భారీ నగదు డిపాజిట్లు, అనుమానాస్పద క్రెడిట్ లావాదేవీలను గుర్తించారు. ఫూల్ సెంటర్ ద్వారానే ఆదాయం వచ్చినట్లు విచారణలో నిమార్ అంగీకరించినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. అయితే ఈ డబ్బును ఆదాయపు పన్ను రిటర్న్‌లో కిరాణా వ్యాపారం, ఇతర వ్యాపారాల ఆదాయంగా వికాస్ చూపించాడని తెలిపారు. 2023లో ఈసీఐఆర్ నమోదు చేసి మనీలాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర, నిధుల ప్రవాహం, క్రిప్టో లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# తుది దశకు చేరుకుంటున్న సర్

## డిజిటలైజేషన్ ప్రక్రియలో ఆలస్యం

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం గడువు సమీపిస్తుండగా ఇంకా స్పందించాల్సిన ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. మిగిలిపోయిన వారి అడ్రస్‌లను తెలుసుకోవడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు, సిబ్బందితో సహా అందరూ ఎన్యుమరేషన్ పత్రాల స్వీకరణపై దృష్టి కేంద్రీకరించారు. గతంతో పోలిస్తే కొంత పరిస్థితి మెరుగ్గా కనిపిస్తున్నప్పటికీ.. ఇంకా ఎన్యుమరేషన్ పత్రాలు ఇవ్వాల్సిన వారు అధికంగానే ఉండటం గమనర్హం.వాటి అందజేతకు కొందరు నిరాకరిస్తుండగా.. మరికొందరు అందు బాటులో లేకపోవడంతో డిజిటలైజేషన్ ఆశించిన స్థాయిలో ముందుకు కదలడం లేదు. ఇంటి అడ్రసులు మారిన వారు కూడా అధిక సంఖ్యలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి సమాచారం అందించి ఎన్యుమరేషన్ పత్రం అందజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సర్ పక్రియ ఆగస్టు 3వ తేదీన ముగుస్తుంది. కేవలం వారం రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఇంత తక్కువ వ్యవధిలో లక్షకు పైగా ఓటర్ల ఎన్యుమరేషన్ పత్రాలు తీసుకొని డిజిటలైజేషన్ చేయడం కష్టసాధ్యమనే చెప్పాలి. అందిన ఎన్యుమరేషన్ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక కేంద్రాల్లో ముమ్మరంగా కసరత్తు కొనసాగుతుంది. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీకి చెందిన వారు ఎన్యుమరేషన్ పత్రాలను తిరిగి ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. తమ స్వస్థలాల్లో ఓటు హక్కు ఉండేలా అక్కడే పత్రాలను ఇస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇటువంటి వారి నుంచి ఆయా ప్రాంతాల్లో ఓటరు నంబర్ తీసుకొని ఆ సమాచారాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. సర్‌లో భాగంగా వీరందరికి ఎన్యుమరేషన్ పత్రాలను జూన్ 25 వ తేదీన ప్రారంభించారు. ఈ క్రమంలో సర్ పక్రియ చివరి దశకు చేరుకుంది.

# పోచమ్మ ఆలయంలో దొంగల బీభత్సం

## బంగారు, వెండి ఆభరణాల చోరీ

రంగారెడ్డి,జూలై28( ప్రజా వీక్షణం ):

జిల్లాలోని గండిపేట్ మండలం ఖానాపూర్ పోచమ్మ ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ప్రసిద్ధ పోచమ్మ తల్లి దేవాలయంలో అర్ధరాత్రి చొరబడిన దుండగులు.. గుడిని గుల్ల చేశారు. అమ్మవారి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు హుండీని దోచుకెళ్లారు. దోపిడీ విలువ సుమారు రూ.20 లక్షల పైనే ఉంటుందని అంచనా. ఆధారాలు దొరక్కుండా ఆలయంలోని సీసీ కెమెరాల డీవీఆర్ కూడా దుండగులు మాయం చేశారు. పక్కా పథకం ప్రకారం, ఆలయ రూట్ మ్యాప్‌పై అవగాహన ఉన్నవారే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని ఆలయ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో దర్యాప్తు ప్రారంభించారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. దొంగల కోసం గాలింపు చేపట్టారు. అమ్మవారి సొత్తును దోచుకెళ్లిన పాపాత్ములను వెంటనే పట్టుకోవాలని భక్తులు, గ్రామస్థుల డిమాండ్ చేస్తున్నారు.

# సింహాచలంలో మొదలైన గిరి ప్రదక్షిణ

## భారీగా తరలివచ్చిన భక్తజనం

విశాఖపట్నం,జూలై28( ప్రజా వీక్షణం ):

సింహాచలం గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. భారీగా తరలివచ్చిన భక్తులు సింహాద్రి అప్పన్న నామస్మరణతో ముందుకు కదులుతున్నారు. దీంతో గిరి ప్రదక్షిణ మార్గాలన్నీ కిటకిటలాడుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, స్థానికులు అల్పాహారం, తాగునీటి సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను డ్రోన్ల ద్వారా గుర్తించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గిరి ప్రదక్షిణ మార్గాల్లో 33 చోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. అత్యవసర సేవల నిమిత్తం 26 అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. అధికారులు, పోలీసుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో గిరి ప్రదక్షిణ కొనసాగుతోంది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ ప్రత్యామ్నాయ ప్రణాళిక, వనమహోత్సవం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పీ లతో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు, ఆరు జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు కాగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా జిల్లాల్లో విత్తన మేళాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విషయంలో ఏవిధమైన సహాయం కావాలన్నా అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని సిఎస్ తెలిపారు. కాగా, రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో విస్తృత స్థాయిలో కురుస్తాయన్న భారత వాతావరణ శాఖ తాజా సూచనల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రధానంగా, వివిధ శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రాచలం, ములుగు, నిర్మల్ జిల్లాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఈ బృందాలను అందుబాటులో ఉంచామన్నారు. హైదరాబాద్, ఇతర ప్రధాన కేంద్రాల్లో ఉన్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను కూడా అవసరం ఉన్న చోటుకు తరలిస్తామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శులు దాసరి హరిచందన, సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి

## శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

నారాయణపేట,జూలై28( ప్రజా వీక్షణం ):



చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు . ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ... ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# ఆటోను బలంగా ఢీకొన్న ట్రాక్టర్

## ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

నెల్లూరు,జూలై28( ప్రజా వీక్షణం ):

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరు వెంకటేశ్వరపురంకు చెందిన ఓ కుటుంబం పెళ్లి సంబంధం విషయంపై సోమవారం మైదుకూరుకు వెళ్లారు. రాత్రి ఆలస్యం అవ్వడంతో మైదుకూరు నుంచి ఉదయం ఆటోలో బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నందనవనం సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై ట్రాక్టర్ వేగంగా వస్తూ మలుపు తిప్పే క్రమంలో వారి ఆటోను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. 108 వాహనంలో క్షతగాత్రులను ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని నెల్లూరుకు తరలించనున్నారు. సీఐ గంగాధర్, ఎస్సై జంపానీ కుమార్‌లు ఆసుపత్రిలో క్షతగాత్రుల వద్ద వివరాలను నమోదు చేశారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జంపానీ కుమార్ తెలిపారు.

# రాజీనామాకు ముందు... ధర్మేంద్ర శాఖ మార్పు

## ఊహాగానాలు తోసిపుచ్చిన బిజెపి ప్రతినిధి

న్యూఢిల్లీ,జూలై28( ప్రజా వీక్షణం ):

కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ముందు శాఖను మారుస్తారని అనేక వార్తలు, ఊహాగానాలు వచ్చాయి. ముఖ్యంగా ఆయనను మరోశాఖకు మార్చాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని కాక్రోచ్ జనతా పార్టీ తిరస్కరించడంతోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చిందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను భాజపా ఖండించింది. అవి పూర్తిగా నిరాధారమైనవని, కల్పితమైనవని పేర్కొంది. ఈ అంశంపై భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమే ఇది అని అన్నారు. ప్రధాన్ మంత్రిత్వ శాఖ మారుస్తామన్న ప్రతిపాదనేదీ కేంద్రం చేయలేదని తెలిపారు. ఇవన్నీ నిరాధార కథనాలేనని కొట్టిపారేశారు. కేవలం సంచలనాల కోసం ఇలాంటి అసత్య వార్తలను వ్యాప్తి చేయవద్దని హితవు పలికారు. నీట్ పేపర్‌లీక్‌పై ఆందోళనల నేపథ్యంలో జులై 25న ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డివాసి మృతి

రంగారెడ్డి,జూలై28( ప్రజా వీక్షణం ):

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా వాసి మృతి చెందారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన శ్రీపాతి దీపారెడ్డి (44) న్యూజెర్సీలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మాడుగుల మండల కేంద్రానికి చెందిన పట్టాభి శేఖర్ రెడ్డి, శశిరేఖ దంపతుల కుమార్తె అయిన దీపారెడ్డికి 20 ఏళ్ల కిందట ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డితో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కావడంతో అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారు. దీపారెడ్డి కారులో ప్రయాణిస్తూ న్యూజెర్సీలో సిగ్నల్ వద్ద ఆగిన సమయంలో మరో కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరికి ఇద్దరు కూతుళ్లు సంస్కృత, హర్షిత ఉన్నారు.

# ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ అరెస్ట్

## అత్తాపూర్ స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్,జూలై28( ప్రజా వీక్షణం ):

సహచర ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదు నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ వద్ద అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని హైదరాబాద్ తరలించారు. శంకరపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసు దర్యాప్తును ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ బదిలీ చేశారు. అకాడమీలో తనపై వేధింపులకు పాల్పడ్డాడని మహిళా ట్రైనీ ఐపీఎస్ ఇచ్చిన ఫిర్యాదుతో ఉదయ్ కృష్ణారెడ్డిపై ఈ నెల 18న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగికంగా వేధించడంతో పాటు.. వ్యక్తిగత వీడియోలను తన భర్తకు పంపించి ఇబ్బందులకు గురి చేశాడని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. విచారణలో భాగంగా నిందితుడు పేర్కొన్న రెండు చిరునామాల్లోనూ నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా పోలీసులకు అతడి ఆచూకీ లభించలేదు. సెల్‌ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు తాజాగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. కేసును పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

29 బుధవారం, జులై 2026

9

www.prajaveekshanam.in

# 'అడుగుల్లో అభినయం'

## కూచిపూడిలో చరణీ ముద్ర.

జూబ్లీహిల్స్: జూలై 28 ( ప్రజా వీక్షణం )

చిన్న వయసులోనే కూచిపూడి నృత్యంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ మోతీనగర్‌కు చెందిన ఓ చిన్నారి అందరి ప్రశంసలు అందుకుంటోంది. నాలుగో తరగతి చదువుతున్నప్పటికీ తన అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ పలువురిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. మోతీనగర్‌లోని అవంతి నగర్‌కు చెందిన రవికిషోర్, వనిజ దంపతుల కుమార్తె చిరంజీవి చరిణి ముద్ర ఎస్.ఆర్. నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. చిన్ననాటి నుంచే చరిణికి నాట్యంపై ఉన్న ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు ఆమె ప్రతిభను ప్రోత్సహిస్తూ బ్రిందావన్ నాట్యాలయంలో కూచిపూడి నృత్య శిక్షణకు చేర్పించారు. చిన్నారి గురువైన అనన్య రెడ్డి మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో సాధన చేస్తున్న చరిణి ముద్ర ఈనెల 25వ తేదీన నగరంలోని సికింద్రాబాద్ లో " తార " అనే కార్యక్రమంలో కూచపూడి నృత్యం ప్రదర్శించి పలువురిని అబ్బుర పరచింది. భవిష్యత్తులో కూచిపూడి రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని మంచి పేరు తీసుకురావాలని ఆమె తల్లిదండ్రులు, గురువులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను స్థానికులు అభినందిస్తూ, చరిణి ముద్ర భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించాలని ఆకాంక్షించారు.







# సంగారావుపేటలో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

### పాల్గొన్న పోలవరం ఏఎంసీ అధ్యక్షులు పొట్ట రామారావు

టీ. నర్సాపురం, జూలై 28 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం, మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సంగారావుపేట గ్రామంలో నేడు 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) అధ్యక్షులు పొట్ట రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టి, ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు టీడీపీ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నవారిలో కుంజా లోకేశ్వరరావు (జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు),కుంజా ఆనందరావు (గ్రామ కమిటీ అధ్యక్షులు),నారం చంటి,వనం అశోక్,,కాసిన రాజు,ఆళ్ళ మునీంద్ర,ఆళ్ల ప్రసాద్, కాసిన రాంబాబు,చుక్కయ్య,ఆళ్ల రమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# నియోజకవర్గ అభివృద్ధి పై అధికారులు శ్రద్ధ చూపండి.. ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర జులై జులై 28 ప్రజా విక్షణం

మహబూబ్ నగర్ మూధ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ, డి ఈ, తదితర అధికారులతో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామపంచాయతీ భవనాలు లేని గ్రామాలను గుర్తించి, నూతన భవనాలకు నిర్మాణం కోసం ప్రపోజల్స్ తయారు చేయాలని, ఆయన కోరారు. నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేని గ్రామాలను గుర్తించి, నూతన పీహెచ్ సి లా ఏర్పాటు కోసం ప్రపోజల్స్ తయారు చేయాలని, ఆయన కోరారు. నియోజకవర్గంలో ఆహార ధాన్యాల నిలువ కేంద్రం (గోడౌన్) లు లేని గ్రామాలను గుర్తించి, నూతన గోడౌన్ ల నిర్మాణం కోసం ప్రపోజల్స్ తయారు చేయాలని, ఆయన కోరారు నియోజకవర్గంలో వివో బిల్డింగ్స్ (మహిళా సంఘాల భవనాలు) లేని గ్రామాలను గుర్తించి, నూతన వివో బిల్డింగ్స్ నిర్మాణానికి ప్రపోజల్స్ తయారు చేయాలని, ఆయన కోరారు. నియోజకవర్గంలో అంగన్వాడీ భవనాలు లేని గ్రామాలను గుర్తించి, అంగన్వాడీ భవనాల నిర్మాణం కోసం ప్రపోజల్స్ తయారు చేయాలని, ఆయన చెప్పారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు, తండాలకు రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రపోజల్స్ తయారు చేయాలని ఆయన కోరారు.



మరియు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పురోగతిని అడిగి తెలుసుకుని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

# పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన రజని

బాపట్ల : జూలై 28 ( ప్రజా వీక్షణం )

మంగళవారం బాపట్ల పట్టణంలోని ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని ప్రపంచ ' పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ' సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి వివరించి,పాఠశాల ప్రాంగణంలో మామిడి మరియు జామ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత అని తెలిపారు. వానాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించడం కోసం జూట్ బ్యాగ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# పోలవరం నియోజకవర్గంలో ఘనంగా 'అమరావతి ఛాంపియన్‌షిప్--2026' క్రీడా పోటీలు ప్రారంభం!



## విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదగాలిలి :....ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకాంక్ష

జీలుగుమిల్లి, జూలై 28:(ప్రజా వీక్షణం)

విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహద పడతాయని ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఉద్ఘాటించారు. అమరావతి ఛాంపియన్‌షిప్--2026లో భాగంగా జీలుగుమిల్లి మండలం బర్రింకాల పాడు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆయన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని మరియు క్రీడాస్ఫూర్తిని



పెంపొందిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు అమరావతి ఛాంపియన్‌షిప్ వంటి సముచిత కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖులు మరియు స్థానిక నాయకులు విచ్చేశారు వారిలో పాఠశాల ప్రిన్సిపాల్స్ పి. రామకృష్ణ, విరాట్, పీడీ రమేష్. అలాగే విద్యాశాఖ అధికారులు ఎంఈఓలు శ్రీనివాస్, బుచ్చయ్య, కోఆర్డినేటర్లు. కూటమి నాయకులు మరియు ఇతర ప్రముఖులు బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, రూపా సత్యనారాయణ, శేఖమూడి సాయి, రాయి సుబ్బారావు, తొమ్మిదేళ్ల దుర్గాప్రసాద్, శొంఠి రామకృష్ణ, చిర్రి నాగరాజు, మద్దాల రమేష్, మందపాటి సూర్య, చప్పిడి హరికృష్ణ, మోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు సౌత్ డీఎస్పీ పూర్ణ చంద్రరావును సన్మానించిన తిరువీధుల

బాపట్ల : జూలై 28 ( ప్రజా వీక్షణం )

గుంటూరు సౌత్ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జీ.పూర్ణ చంద్రరావును గుంటూరు నగరంలోని అంకమ్మ నగర్ లో మంగళవారం రాష్ట్ర టీడీపీ నాయకులు,జాతీయ యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నందిగామలో ఘనంగా బీజేపీ 'సర్ ' రెండవ దశ అవగాహన సదస్సు!

### " లోపాలు లేని ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యం: బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సిద్ధం కావాలి."

**నందిగామ జులై 28 (ప్రజావీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ బి.ఎల్.ఏ-1 పోసాని గురునాధం అధ్యక్షతన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నందిగామలో నియోజకవర్గ బి.ఎల్.ఏ-2 కార్యకర్తల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరియు సర్ కోస్తా జోనల్ ఇన్‌ఛార్జ్ శ్రీ మేకల హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్ తాతాజీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. రాబోయే ఆగస్టు నెలలో చేపట్టాల్సిన బాధ్యతల గురించి, ముఖ్యంగా సర్ రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఫారమ్ 6, 7 మరియు 8 ల వినియోగంపై నాయకులు బి.ఎల్.ఏ-2 కార్యకర్తలకు సమగ్రమైన దిశానిర్దేశం చేశారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశ్యం స్పష్టమైన, కచ్చితమైన మరియు లోపాలు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమేనని వక్తలు చెప్పారు. ఓటర్ల వివరాల సరిచూత (వెరిఫికేషన్) ప్రక్రియలో బి.ఎల్.ఏ-2 కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొనాలని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమయ్యే క్రమంలో బూత్ స్థాయిలో బీజేపీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జి. శివకృష్ణరెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి తోర్లికొండ సీతారామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి, నాయకులు రమాదేవి, మునగంటి కామేశ్వరరావు, బాలకృష్ణ, మహేష్, జక్కన్న వెంకటరావు, కేదార్‌నాథ్ శర్మ, జైపాల్, రోజా తదితర పార్టీ నాయకులు మరియు బి.ఎల్.ఏ-2 కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పట్టిసీమ కాలువ నుండి తాడిపూడి కాలువకు గొల్లగూడెం గేట్లు వద్ద నుండి నీరు విడుదల చేయాలి.

### గోదావరి కుడి కాలువ వద్ద తాడిపూడి కాలువకు అనుసంధానంగా తూరలు ఏర్పాటు చేయాలి.

### తాడిపూడి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తాడిపూడి ఆయకట్టు రైతులు ధర్నా..

**ఉంగుటూరు జూలై 28:(ప్రజా వీక్షణం)**

తాడిపూడి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని, గొల్లగూడెంలోని గోదావరి కుడి కాలువ గేట్లు వద్ద తాడిపూడి కాలువకు అనుసంధానంగా తూరలు ఏర్పాటు చేసి తాడిపూడికి పట్టిసీమ నీరు మళ్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గొల్లగూడెంలోని పోలవరం కుడి కాలువ గేట్లు వద్ద మంగళవారం రైతులు ధర్నా నిర్వహించారు. తాడిపూడి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలంటూ నినాదాలు చేశారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, తాడిపూడి ఎత్తిపోతలు ఆయకట్టు రైతులు పట్టిసీమ కాలువను, తాడిపూడి ఎత్తిపోతల కాలవను పరిశీలించారు. సాగునీటి సమస్యలను రైతులను అడిగి రైతు సంఘం నాయకులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, తాడిపూడి ఆయకట్టు రైతు మలకలపల్లి నాగ వెంకట శివప్రసాద్ మాట్లాడారు. తాడిపూడి ఆయకట్టు రైతుల సమస్యలను ఇరిగేషన్ అధికారులు,ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఉంగుటూరు మండలంలోని గొల్లగూడెం, కొత్తగూడెం, తిమ్మయ్య పాలెం, కంసాలి కుంట,ఏ.గోకవరం, ద్వారకాతిరుమల మండలంలోని తక్కెళ్ళపాడు, గుణ్ణంపల్లి, సత్తాల, సంద్రకుంట తదితర గ్రామాల పరిధిలో పదివేల ఎకరాలకు పైగా సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. పట్టిసీమ కాలువ నీరును తాడిపూడికి మళ్లించడం ద్వారా సమృద్ధిగా సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవకపోవడంతో పంటలకు సాగునీరు అంబక తాడిపూడి ఆయకట్ట రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు వేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం,ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి తాడిపూడి ఆయకట్టు రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని, అందుకు పోలవరం కుడి కాలువ నుండి గొల్లగూడెం గేట్లు వద్ద తాడిపూడి అనుసంధానంగా తూరలు ఏర్పాటుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దాసరి సతీష్, తాడిపూడి ఆయకట్టు రైతులు గంటా సురేష్ వేణుబాబు, గంటా ఆనంద్ కుమార్, బండి శ్రీనివాసరావు, విడియాల శ్రీనివాసరావు, దాసరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి





### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 28 (ప్రజా వీక్షణం)**

రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, విద్యార్థుల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమానికి తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి విశేష స్పందన లభించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి యువజన నాయకులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్లలో భీమవరం నిరసన కార్యక్రమానికి మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా, విద్యకు సంబంధించిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన పోరాడుతుందని, విద్యార్థుల హక్కుల కోసం అవసరమైతే మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువజన నాయకులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్లలో భీమవరం ర్యాలీగా తరలివెళ్లారు. ర్యాలీని వడ్డీ రఘురాం నాయుడు జెండా ఊపి ప్రారంభించారు.

# జంగారెడ్డిగూడెంలో నేడు అట్టహాసంగా "2కే రన్".. సర్వం సిద్ధం!





### ఉదయం 6 గంటలకు బస్ స్టాండ్ నుండి బాయ్స్ హైస్కూలు వరకు పరుగు

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

**జంగారెడ్డిగూడెం జులై 29(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో ఆరోగ్యంపై అవగాహన కల్పించే లక్ష్యంతో చేపట్టిన ప్రతిష్టాత్మక "2కే రన్" కార్యక్రమం నేడు ఉదయం 6 గంటలకు అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. స్థానిక బస్ స్టాండ్ నుండి అశ్వారావుపేట రోడ్డు లోని బాయ్స్ హైస్కూలు వరకు ఈ రెండు కిలోమీటర్ల పరుగుల కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు, ప్రజలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు (ఎమ్మెల్యే) సొంగ రోషన్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, రన్‌ను ప్రారంభించి పాల్గొనేవారందరికీ తగిన ప్రోత్సాహం అందించనున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రన్ కోసం ప్రత్యేకంగా ముద్రించిన టీ-షర్టులను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఉదారంగా ముందుకు వచ్చి స్పాన్సర్‌షిప్ అందించిన ప్రముఖ సంస్థలైన జీవి మాల్ , వేణు హాస్పిటల్ మరియు చందన బ్రదర్స్ ప్రతినిధులు ఈ వేడుకలో భాగమయ్యారు.నేటి ఉదయం జరిగే ఈ మహా ప్రదర్శనలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, పట్టణ స్థాయి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, పట్టణ టిడిపి అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్, జడ్పీటీసీ పొల్నాటి బాబ్జి, చిట్టిబొయిన రామలింగేశ్వరరావు, రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, రాజన పండు, కోనేటి చంటి, దాకారపు కృష్ణ, జీవి మాల్ శ్రీనివాస్, వేణు హాస్పిటల్ నరేంద్ర, చందన బ్రదర్స్ బ్రహ్మం, తూటికుంట రాము, జగత్, మహంకాళి రామ్మోహన్, వడిగళ్ల శ్రీను, శీలం గోపి, సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొంటున్నారు.

# ఉమ్మడి సంస్కృతి పునాది పైనే బలమైన భారతదేశ నిర్మాణం చరిత్రను సమగ్రంగా చదవాలి





### ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జులై 28 (ప్రజా వీక్షణం)**

భారతీయ సంస్కృతిలోని బహుళత్వాన్ని, వైవిధ్యాన్ని, సామరస్యతను పరిరక్షించుకోవడం ద్వారానే దేశం ముందంజ వేస్తుందని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ సూచించారు. స్థానిక కపర్ది భవనంలో పశ్చిమ గోదావరి జిల్లా సిపిఐ కార్యకర్తల మూడురోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం రెండవరోజు ఆయన భారతీయ చరిత్ర - సంస్కృతి అనే అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సోమసుందర్ మాట్లాడుతూ వేల సంవత్సరాల చరిత్ర కలిగిన భారత ఉపఖండంలో విభిన్న జాతులు, భాషలు, కులాలు, మతాలు, ఆచార వ్యవహారాలు కలగలిసి పోయాయనీ తెలిపారు. శతాబ్దాల తరబడి వివిధ జాతుల మధ్య జరిగిన ఆదాన ప్రదానాల కారణంగా ఒక బలమైన ఉమ్మడి సంస్కృతి రూపొందిందన్నారు. దాని పునాదిపైనే బలమైన భారతీయ సమాజం ఏర్పడిందని చెప్పారు. ఇప్పుడు దానిని విభజించడం ఎవరివల్లా సాధ్యం కాదన్నారు. వలస పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన జాతీయోద్యమంలో జాతీయ కాంగ్రెస్ తో పాటు, పలు విప్లవబృందాలు, కమ్యూనిస్టులు, సోషలిస్టులు, అంబేద్కర్ వాదులు, సంఘ సంస్కర్తలు పాల్గొన్నారని, కార్యాచరణపై వారిలో వారికి ఎన్ని అభిప్రాయ భేదాలున్నా, రాజ్యాంగ ఆదర్శాల రూపకల్పనలో మాత్రం వారంతా ఒకేవైపు నిలబడ్డారని సోమసుందర్ వివరించారు. ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, మత సామరస్యం, సామాజిక న్యాయం , సామ్యవాదం వంటి లక్ష్యాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించారని , అందువల్లనే భారతదేశం ఒక ప్రజాస్వామ్య సమాజంగా నిలదొక్కుకున్నదని సోమసుందర్ వివరించారు. ఇరుగుపొరుగు దేశాలు ఇప్పటికీ స్థిరమైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకోలేకపోయాయని, అవి విఫల సమాజాలుగా తయారయ్యాయని తెలిపారు. భారతీయ సమాజంలోని బలమైన ఉమ్మడి సంస్కృతినీ, బహుళత్వాన్ని తొలగించి ఒక మూస పోసిన పద్ధతిలో సమాజాన్ని నిర్మించాలని ప్రయత్నిస్తే దేశ సమగ్రతకు తీవ్ర హాని జరుగుతుందని సోమసుందర్ హెచ్చరించారు. ఆధునిక, ప్రగతిశీల భారతదేశాన్ని నిర్మించడానికి భారత రాజ్యాంగాన్ని మించిన ఆయుధం మరొకటి లేదని, వివక్షలు, వ్యత్యాసాలు లేని భారతదేశం కోసం భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, సామాజిక న్యాయ సాధనకు పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల బీమారావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను, మతతత్వ ఎజెండాను వ్యతిరేకిస్తూ ఆగస్ట్ 6 నుంచి 15 వరకూ పార్టీ నిర్వహించ తలపెట్టిన ప్రచార యాత్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 1 వ తేదీన జరగనున్న "ఛలో న్యూఢిల్లీ" కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. శిక్షణా తరగతుల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, ఎం.సీతారాం ప్రసాద్, బొద్దాని నాగరాజు, సికిలే పుష్ప కుమారి, తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు . తొలుత పూడి వెంకట్రావు బృందం అభ్యుదయ, విప్లవ గేయాలు ఆలపించారు. జిల్లా నలుమూలల నుంచి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

SPORTS/ BUSINESS

29 బుధవారం, జులై 2026

11

www.prajaveekshanam.in

# అభిషేక్ బలహీనత ప్రత్యర్థులకు తెలిసిపోయింది

అభిషేక్ శర్మపై కృష్ణమాచారి శ్రీకాంత్ వ్యాఖ్యలు అభిషేక్ శర్మ .. ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున మెరుపులు మెరిపించి, ఆపై భారత్ తరపున కూడా సత్తాచాటిన ఈ ప్లేయర్ ప్రస్తుతం ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. యూకే టూర్ సహా.. ఇటీవల జింబాబ్వే పర్యటనలోనూ అతడు ఆశించిన మేర రాణించలేకపోయాడు. దీంతో అతడిపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. 2-3 మ్యాచ్‌లలో సరిగ్గా ఆడలేదనే కారణంతా టీ20 ప్రపంచకప్ 2026 హీరో సంజూ శాంసన్‌ను జట్టు నుంచి తప్పించినప్పుడు.. అభిషేక్‌కు ఎందుకు మినహాయింపు ఇస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇదే విషయంపై టీమిండియా మాజీ చీఫ్ సెలక్టర్ కృష్ణ మాచారి శ్రీకాంత్ స్పందించారు. అభిషేక్ విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రిస్ శ్రీకాంత్ వ్యాఖ్యానించారు. "టీ20 ప్రపంచ కప్ 2026 నుంచే ప్రత్యర్థులు అభిషేక్ శర్మ ఆట తీరును పసిగట్టేశారు. అతడి బలహీనతను గుర్తించి, ఎలా కట్టడి చేయాలో తెలుసుకున్నారు. పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్న అభిషేక్ విషయంలో సెలక్టర్లు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని నాకు అనిపిస్తోంది. సంజూ శాం సన్‌కు మళ్లీ అవకాశం లభిస్తుందని భావిస్తున్నా"

# విండీస్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ సరికొత్త చరిత్ర



టెస్టు క్రికెట్ చరిత్రలో ఎన్నడూ చూడని ఒక అపూర్వ ఘట్టానికి ట్రినిడాడ్ మైదానం వేదికైంది. పాకిస్థాన్‌తో జరుగుతున్న మొదటి టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆటలో వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ సంచలన బౌలింగ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. వరుసగా ఐదు ఓవర్లలో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా ఐదు వికెట్లు తీశాడు. దీంతో అంతర్జాతీయ టెస్టు క్రికెట్ 148 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఈ ఘనత సాధించిన ఏకైక బౌలర్‌గా గ్రీవ్స్ రికార్డులకెక్కాడు. బలమైన స్థితిలో ఉన్న పాకిస్థాన్ ఇన్నింగ్స్‌ను గ్రీవ్స్ తన అద్భుతమైన స్వింగ్ బౌలింగ్‌తో కకావికలం చేశాడు. కేవలం 27 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం ద్వారా తన కెరీర్ బెస్ట్ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. గతంలో ఇంగ్లాండ్ దిగ్గజ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ 2016లో జోహ్యాన్నెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాపై వరుసగా 4 వికెట్ మెయిడెన్ ఓవర్లు వేసి నమోదు చేసిన ఆల్ టైమ్ రికార్డును గ్రీవ్స్ బద్దలు కొట్టాడు. గ్రీవ్స్ ధాటికి పాకిస్థాన్ 282 పరుగులకే కుప్పకూలింది. దీంతో విండీస్ జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 29 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఈ అద్భుత రికార్డుతో జస్టిన్ గ్రీవ్స్.. ప్రపంచ క్రికెట్‌లో మరోసారి చర్చనీయాంశంగా మారాడు. 2025 డిసెం బర్‌లో న్యూజిలాండ్‌పై నాలుగో ఇన్నింగ్స్‌లో 202 పరుగులతో అజే యంగా నిలిచి, ప్రపంచ దృష్టిని ఆకర్షి ంచిన అతడు, గతేడాది శ్రీలంకపై 180 పరుగులు చేసి బ్యాటర్‌గా తన సత్తా చాటాడు. ఇప్పుడు బౌలింగ్‌లోనూ ప్రపంచ రికార్డు సృష్టించి, వెస్టిండీస్‌లో కీలక ఆల్‌రౌండర్‌గా తన స్థానాన్ని స్థిరపరుచుకున్నాడు. గ్రీవ్స్ సంచలన బౌలింగ్ చేసినప్పటికీ, మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ప్రస్తుతం విండీస్ ఓవరాల్‌గా 155 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఒకవేళ విండీస్ టెయిలెండర్లు పట్టుదలతో బ్యాటింగ్ చేసి.. 250కి పైగా లక్ష్యాన్ని పాక్‌కు నిర్దేశిస్తే మ్యాచ్ ఆసక్తికరంగా మారనుంది. అపుడు ఇరు జట్లకూ సమాన విజయావకాశాలు ఉంటాయి.

# జడేజా, సారాంశ్‌కు జట్టులో చోటు

## శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు భారత జట్టు ప్రకటన



శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రవీంద్ర జడేజా జట్టులోకి తిరిగి రాగా, యువ ఆల్‌రౌండర్ సారాంశ్ జైన్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. ఈ సిరీస్‌కి శుబ్‌మన్ గిల్ కెప్టెన్ కాగా, కె.ఎల్. రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు సెలక్టర్లు ప్రకటించారు. గాయాలతో బాధపడుతున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, టాప్-ఆర్డర్ బ్యాటర్ బి. సాయి సుదర్శన్ జట్టులో ఎంపికైనప్పటికీ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే వీరు బరిలోకి దిగనున్నారు. స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ప్రస్తుతం తొడ కండరాల గాయంతో బాధపడుతున్నారు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆయన రీహాబిలిటేషన్ లో ఉన్నారు. శ్రీలంకతో జరిగే తొలి టెస్టు సమయానికి ఆయన పూర్తిగా కోలుకునే అవకాశాలు కనిపంచడం లేదు. ఈ నేపథ్యంలో తుది జట్టులో ముందే ఊహించినట్లుగానే సెలెక్టర్లు సారాంశ్ జైన్ వైపు మొగ్గు చూపారు. శ్రీలంక పర్యటనలో భాగంగా భారత జట్టు రెండు టెస్టులు ఆడనుంది. టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు, శ్రీలంక పరిస్థితులకు అలవాటుపడేందుకు ఆగస్టు 7 నుంచి భారత్ నాలుగు రోజుల వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. ఆగస్టు 15 నుంచి 19 వరకు గాలే వేదికగా జరగనుంది. ఆగస్టు 23 నుండి 27 వరకు రెండో టెస్టు కొలంబో వేదికగా జరగనుంది. మధ్యప్రదేశ్ జట్టు రంజీ ట్రోఫీ విజేతగా నిలవడంలో సారాంశ్ జైన్ అత్యంత కీలక పాత్ర పోషించాడు. కోచ్ చంద్రకాంత్ పండిత్ మార్గదర్శకత్వంలో రూపుదిద్దుకున్న పొడవైన ఆఫ్‌స్పిన్నర్, పక్కా ప్రణాళికలతో ప్రత్యర్థి బ్యాటర్లను మెయిడిన్ ఓవర్లు, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేయడంలో దిట్ట. ఇటీవల ఇండియా 'ఎ' శ్రీలంక పర్యటనలో సారాంశ్ బౌలింగ్?లో ప్రతిభ కనబర్చాడు. శ్రీలంక 'ఎ' జట్టుతో జరిగిన రెండు మ్యాచ్‌లలో 6 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. బౌలింగ్‌లోనే కాకుండా, కింది వరుస బ్యాటింగ్‌లో అత్యంత కీలకమైన సమయంలో ఒత్తిడిని జయించి 70 పరుగులు (నాటౌట్) చేసి సత్తాచాటాడు. సారాంశ్ దేశవాళీ క్రికెట్‌లోనూ అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. 54 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 188 వికెట్లు పడగొట్టడంతో పాటు 2,223 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 14 హాఫ్? సెంచరీలు ఉన్నాయి.









# ప్యారడైజ్ స్పెషల్ సాంగ్ కోసం కీర్తి సురేశ్?

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఫిలింనగర్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజా ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలో ఉండే ఓ హై-వోల్టేజ్ మాస్ స్పెషల్ సాంగ్ కోసం జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్‌ను తీసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ప్రచారం నిజమైతే నాని, కీర్తి సురేష్ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'నేను లోకల్' మంచి విజయాన్ని అందుకుంది. అనంతరం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన దసరాస లోనూ ఈ జంట మరోసారి ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు అదే దర్శకుడు తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ లో కీర్తి సురేష్ ప్రత్యేక గీతంలో కనిపించే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన పాటలు దేశవ్యాప్తంగా భారీ ఆదరణ పొందుతున్నాయి. ఒకవేళ కీర్తి సురేష్ స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తే, అనిరుధ్ మాస్ బీట్‌కు ఆమె డ్యాన్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కీర్తి సురేష్ తెలుగు ప్రేక్షకులకు 'నేను శైలజ' సినిమాతో పరిచయమయ్యారు. తొలి చిత్రంతోనే తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, తర్వాత మహానటి లో సావిత్రి పాత్రను అద్భుతంగా పోషించి జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకున్నారు. ఆ తర్వాత 'సర్కారు వారి పాట', 'భోళా శంకర్' వంటి పెద్ద చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా సమానంగా ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. విజయ్ దేవరకొండ సరసన తెరకెక్కుతున్న 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు, దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న వెంకటేష్,కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ చిత్రంలో కూడా ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ క్రమంలో ది ప్యారడైజ్ లో స్పెషల్ సాంగ్ చేసే అవకాశం ఉందనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోవద్దు

## అభిమానులకు అల్లు అర్జున్ సూచన



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ శౌర్య భవన్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అల్లు అర్జున్, సోషల్ మీడియాలో నిత్యం ఎదురయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై తీవ్రంగా స్పందించారు. నెట్టింట జరిగే దుష్ప్రచారాలను, అనవసర వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని, వాటికి ఎలాంటి స్పందన ఇవ్వకుండా సంయమనం పాటించాలని తన అభిమానులకు ఆయన హితవు పలికారు. అభిమానులందరూ సానుకూల ధోరణితో ముందుకు సాగాలని, తమ సమయాన్ని, శక్తిని మంచి పనులకే వెచ్చించాలని బన్నీ ఈ వేదికగా సందేశమిచ్చారు. అభిమానుల ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వారితో కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు. సినిమాల విషయానికి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో రాకా సినిమా చేస్తున్నాడు ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. కళనిధి మారాన్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం అనంతరం లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నాడు బన్నీ.

# హారర్ థ్రిల్లర్ '418' విడుదల వాయిదా

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ '418' కోసం ఎదురుచూస్తున్న సినీ అభిమానులకు స్వల్ప నిరాశ ఎదురైంది. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన మైత్రీ మూవీ మేకర్స్, సినిమా విడుదలను వాయిదా వేస్తున్నామని తెలిపింది. అయితే ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను మాత్రం వెల్లడించలేదు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని అభిమానులకు హామీ ఇచ్చింది. ప్రస్తుతం చిత్రబృందం విడుదల వాయిదాకు సంబంధించి ఎలాంటి అధికారిక కారణం చెప్పలేదు. దీంతో సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్, సాంకేతిక అంశాలు లేదా విడుదల ప్రణాళికలో మార్పుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారా అనే చర్చ సినీ వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. '418' ఒక ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార సామగ్రి సినిమాపై ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా సస్పెన్స్, భయానక అంశాలతో కథను తెరకెక్కిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో ప్రీతి పగడాల కథానాయికగా నటిస్తున్నారు. ఆమెతో పాటు చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొత్త తరహా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణ దర్శకుడు ప్రశాంత్ నీల్ మద్దతు.

# రిజర్వేషన్లపై తన పేరుతో తప్పుడు ప్రచారాలు



వాటిని నమ్మవద్దని కోరిన నటి శిల్పాశెట్టి

రిజర్వేషన్ల అంశంపై తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పూర్తిగా అబద్ధమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని నటి శిల్పా శెట్టి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తన పేరును ఉపయోగిస్తూ కొందరు కావాలని నిందలు వేస్తున్నారని, అది పూర్తిగా కల్పితమైన వార్త అని స్పష్టం చేశారు. నా పేరును ఉపయోగిస్తూ రిజర్వేషన్లపై వైరల్ అవుతున్న తప్పుడు ప్రకటనలు చూసి తీవ్ర షాక్‌కు గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం మరియు దుర్బుద్ధితో కూడిన చెత్త ప్రచారం. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ఎవరూ నమ్మకండి అంటూ శిల్పా రాసుకోచ్చింది.రిజర్వేషన్ వ్యవస్థను ఉద్దేశించి వైద్యులు, కులాల ఆధారంగా రోగులకు చికిత్స చేయాలంటూ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టినట్లుగా ఒక స్క్రీన్‌షాట్ నెట్టింట తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ వివాదం ముదరకముందే శిల్పా స్పందించి ఆ వార్తలకు తెరదించింది. ఇక సినిమాల విషయానికొస్తే, శిల్పా శెట్టి ఇటీవల ధ్రువ సర్జా, సంజయ్ దత్, రవిచంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కేడీ: ది డెవిల్' అనే కన్నడ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'మా హై నా' అనే ప్రముఖ రియాలిటీ కుకింగ్ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.



# డిఫరెంట్ లవ్ స్టోరీ.. చెన్నై లవ్ స్టోరీపై నాగచైతన్య...

తనకు ప్రేమకథలంటే ఇష్టమన్నారు నటుడు నాగ చైతన్య. కొవిడ్ తర్వాత లవ్‌స్టోరీలు తెరకెక్కట్లేదని తాను బాధపడినట్లు చెప్పారు. కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన తాజా చిత్రం 'చెన్నైలవ్ స్టోరీ'. ఈ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొవిడ్ తర్వాత ప్రేమకథలు రావట్లేదని భయపడ్డా. ప్రేక్షకులు థియేటర్‌లకు వెళ్తారా.. ప్రేమకథలు చూస్తారా? అని అనుకున్నాను. ఇప్పుడు మళ్లీ ఆ ట్రెండ్ ప్రారంభమైంది. 'చెన్నై లవ్‌స్టోరీ'తో మంచి ప్రేమకథను అందించారు. ఇప్పటి వరకూ ఇద్దరు ప్రేమించుకోవడం పెళ్లి చేసుకోవడం ఇలాంటి కథలే చూశాం. కానీ, బ్రేకప్ ప్రేమకథ ఎలా ఉంటుందనేది ఇందులో చూపించారు. ఇప్పటి తరానికి బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది. ఇలాంటి స్టోరీలు రావాలని ఎంతో ఎదురుచూశా. ఈ చిత్రం చూసిన తర్వాత చాలా ఆనందించా' అని నాగచైతన్య అన్నారు. సాయి రాజేశ్ ఈ కథను చాలా గొప్పగా రాశారని ప్రశంసించారు. కిరణ్ అబ్బవరం ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారని నాగచైతన్య అన్నారు. 'క' సినిమా ఈవెంట్‌లో కిరణ్ స్పీచ్ విని తాను ఎంతో బాధపడినట్లు చెప్పారు. సినిమా కోసం కిరణ్ ఎంతో కష్టపడతాడని తెలిపారు. శ్రీ గౌరీ ప్రియ కెరీర్‌లో ఈ సినిమా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఈ చిత్రబృందమంతా ఎంతో కష్టపడి వర్క్ చేసిందని.. కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో నిర్మాత ఎస్‌కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఒక సినిమా పోస్టర్ మీద కలెక్షన్‌లు వేయడం కంటే ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకోవడం నిజమైన విజయమని నాగచైతన్య అన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com